www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
సోమవారం ▪ 21-8-2017



16

బాల భీముడు

- 'ఖని' ప్రభుత్వాసుపత్రిలో 4.5 కిలోల శిశువు జననం
- సాధారణ ప్రసవం చేసిన వైద్యులు

- కళ్యాణ్‌నగర్

6



తల్లిఒడిలో శిశువు

పెద్దపల్లికి
మున్సిపాలిటీ హోదా..



పెద్దపల్లి పట్టణం

పెద్దపల్లి నగరపంచాయతీ

పెద్దపల్లి నగర పంచాయతీకి మున్సిపాలిటీ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. 55 సంవత్సరాల క్రితమే పదేళ్ల పాటు పెద్దపల్లి మున్సిపాలిటీగా కొనసాగింది. ప్రస్తుతం మున్సిపాలిటీ హోదా రావడంతో పట్టణ రూపు రేఖలు మారనున్నాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా పెద్దపల్లిని జిల్లాగా ఏర్పాటు చేసిన సమయంలోనే మున్సిపాలిటీ హోదా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు పది మాసాల అనంతరం మున్సిపల్ హోదా కల్పించారు. ప్రస్తుతం పట్టణంలో 48 వేల వరకు జనాభా ఉండడంతో గ్రేడ్-3 మున్సిపాలిటీగా హోదా కల్పించారు. పెద్దపల్లిలో బంధంపల్లి, రంగంపల్లి, చందపల్లి పంచాయతీల తో పాటు పెద్ద కల్వల పంచాయతీలను కూడా కలిపితే మున్సిపాలిటీ హోదా గ్రేడ్-1కు పెరిగే అవకాశాలున్నాయి.

7లో

- గ్రేడ్- 3 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- జిల్లా కేంద్రం కావడంతో పెరిగిన హోదా
- 55 ఏళ్ల క్రితమే మున్సిపాలిటీగా ఉన్న పెద్దపల్లి
- మారనున్న పట్టణ రూపు రేఖలు

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి





ఓడీఎఫ్ నగరంగా
రామగుండం

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరం(ఓడీఎఫ్)గా ప్రకటించారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణాలుగా తీర్చిదిద్దాలని మున్సిపల్‌శాఖ మంత్రి ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో బహిరంగ మలవిసర్జన జరుగుతున్న ప్రాంతాలపై దృష్టి పెట్టింది. కార్పొరేషన్ పరిధిలో 4,529 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించారు.

- నోటిఫికేషన్ జారీ చేసిన కార్పొరేషన్
- లేబర్ కాలనీల్లో పెద్దసంఖ్యలో నిర్మాణాలు
- ఎన్‌టీపీసీ, సింగరేణి కాలనీల్లో దరఖాస్తులు నిల్
- 4,529 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం
- కాంట్రాక్టర్లకు టార్గెట్లు పెట్టి కట్టించిన కార్పొరేషన్

- కోల్‌సిటీ

2లో

ప్రజాస్వామిక తెలంగాణ ప్రజల ఆకాంక్ష

- భారత దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులు
- వర్గ పోరాటంతోనే దోపిడీ పీడనల నిర్మూలన సాధ్యం

-పెద్దపల్లి కల్చరల్

6లో



మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే

ఓడీఎఫ్ నగరంగా రామగుండం

కోల్‌సిటీ : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరం(ఓడీఎఫ్)గా ప్రకటించారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణాలుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో బహిరంగ మలవిసర్జన జరుగుతున్న ప్రాంతాలపై దృష్టి పెట్టింది. శివారు గ్రామాలు, రోజువారీ, వలస కూలీలు నివసిస్తున్న ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని సంకల్పించారు. కార్పొరేషన్ పరిధిలో 4,529 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించారు. వీటితో పాటు నేరుగా డ్రైన్‌లపై ఉన్న మరుగుదొడ్ల స్థానంలో ఇన్‌శానిటరీ మరుగుదొడ్లను నిర్మించారు. కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా రామగుండం పట్టణంతో పాటు పీకే రామయ్యకాలనీ, ఇందిరానగర్, మల్కాపురం వంటి ప్రాంతాల్లో ఎక్కువ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిపారు. సింగరేణి కాలనీలైన యైటింక్లయిన్ 39, 40 డివిజన్లు, ఎన్టీపీసీ ప్రాంతాలైన 47, 48 డివిజన్లలో దరఖాస్తులు రాలేదు. సింగరేణి కార్మికులు అత్యధికంగా నివాసముండే ప్రాంతాల్లో ఇప్పటికే మరుగుదొడ్ల వ్యవస్థ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఉండడంతో కొత్త నిర్మాణాల అవసరం పడలేదు. ఒక్కో మరుగుదొడ్డికి రూ.12వేలు బిల్లులు చెల్లించారు.

కాంట్రాక్టర్లకు టార్గెట్‌తో నెరవేసిన లక్ష్యం

రామగుండం కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో యంత్రాంగం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. లబ్ధిదారులు నిర్మించుకునేందుకు ఆసక్తి ప్రదర్శించక పోవడం, గతంలో కొందరు వ్యక్తులు నిర్మాణాలు జరిపినా వాటిని మధ్యలోనే నిలిపివేయడం కార్పొరేషన్‌కు తలనొప్పిగా మారింది. ఈ పరిస్థితుల్లో మున్సిపల్ కాంట్రాక్టర్లకు టార్గెట్లు పెట్టారు. ముఖ్యమైన కాంట్రాక్టర్లకు ఒక్కొక్కరికి 20 నుంచి 40వరకు మరుగుదొడ్ల బాధ్యతలు అప్పగించారు.రాత్రి, పగలు కాంట్రాక్టర్లు పనులు చేసి నిర్మాణాలను పూర్తి చేశారు. దీంతో కార్పొరేషన్ లక్ష్యాన్ని సాధించింది. దీనికి తోడు కేశోరాం సంస్థ సబ్సిడీ ధరపై సిమెంట్ అందజేయగా యంగ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ 150 వ్యక్తిగత మరుగుదొడ్లకు వినియోగించే బేసిన్లను అందజేసింది. ప్రభుత్వం కూడా ఉచితంగా ఇసుకను అందించింది.

కార్మిక ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లు

వలస కూలీలు, కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం జరుపుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే 18 సామూహిక మరుగుదొడ్ల ఉన్నాయి. వీటితో మరో నాలుగు సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే 34వ డివిజన్ పరిధిలోని ఒరియా కాలనీలో ఈ నిర్మాణం పూర్తయ్యింది. 4వ డివిజన్ పరిధిలోని మసీదు ఏరియా, లేబర్ కాలనీల్లో నిర్మిస్తున్నారు. అదే విధంగా 2వ డివిజన్ పరిధిలోని పోచమ్మ టెంపుల్ ఏరియాలో నిర్మాణం జరుగుతుంది.



ఇతర రాష్ట్రాల కూలీలు నివసించే ఒరియా కాలనీ

స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వేలో ఓడీఎఫ్ కీలకం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వేలో బహిరంగ మలమూత్ర విసర్జన రహిత ప్రాంతం(ఓడీఎఫ్) కీలకం. ఈ సర్వేలో 2000మార్కులకు గాను ఓడీఎఫ్‌కే 600మార్కులు ఉంటాయి. రామగుండం కార్పొరేషన్ గతంలో 22శాతం కూడా ఓడీఎఫ్ లక్ష్యాన్ని చేరుకోక పోవడంతో మార్కులు తగ్గి ర్యాంకింగ్ పడిపోయింది. ఈ సారి ర్యాంకింగ్ పెరిగే అవకాశం ఉంది.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు మరిన్ని దరఖాస్తులు..

కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించినా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వివిధ డివిజన్ల నుంచి దరఖాస్తులు వస్తున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా కార్పొరేషన్ శివారు ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తులు వస్తున్నట్టు తెలుస్తున్నది. చాలా వరకు దరఖాస్తులు కార్పొరేటర్ల వద్దే ఉన్నాయి.

అలాగే నాలాలకు నేరుగా డ్రైనేజీ వదిలిన నివాసాలకు ఇప్పటికే చాలా వరకు నోటీసులు ఇచ్చారు. సెప్టిక్ ట్యాంకు నిర్మించుకోవాలని నోటీసులు ఇచ్చినా ఇంకా కొన్ని ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం జరుగలేదు. వీటిపై కార్పొరేషన్ దృష్టి పెట్టింది.

క్యూసీఐ పరిశీలన తరువాతే ధ్రువీకరణ

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించినా క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ) ధ్రువీకరణే అంతిమం కానున్నది. త్వరలోన క్యూసీఐ బృందం రామగుండంలో పర్యటించి పరిశీలన జరుపనున్నది.

మరో సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి

- పగని సాగర్, ఒరియా కాలనీ



మా కాలనీలో రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక సులభ్ కాంప్లెక్స్ నిర్మించారు. ఇది బాగానే ఉన్నా ఇక్కడ ఎక్కువ మంది నివసిస్తుండడంతో అది సరిపోయే పరిస్థితి లేదు. అందుకే మరొకటి లేదా రెండు సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే సౌకర్యంగా ఉంటుంది.

తొలగిన ఇబ్బందులు

- గంగా సాగర్, ఒరియా కాలనీ



మా ఒరియా కాలనీలో సామూహిక మరుగుదొడ్డి నిర్మించడంతో కొంత వరకు ఇబ్బందులు తొలగాయి. సొంతంగా మరుగుదొడ్డి లేక పోవడం వల్ల బయటకు వెళ్లేవాళ్లం. కానీ కార్పొరేషన్ సామూహిక మరుగుదొడ్డి నిర్మించడం వల్ల సౌకర్యంగా మారింది. దీంతో పాటు జనాభాకు తగ్గట్టుగా సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తే చాలా బాగుంటుంది.

15రోజుల గడువులో మరుగుదొడ్లు పూర్తి

- జాన్‌శామ్‌సన్, కమిషనర్, కార్పొరేషన్



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో దరఖాస్తులు వచ్చిన ప్రకారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఓడీఎఫ్‌కు సంబంధించి ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేశాం. ఈ 15రోజుల్లో మరుగుదొడ్లు మంజూరు కావాలని అడిగినా నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఓడీఎఫ్‌పై క్యూసీఐ బృందం పరిశీలన జరుపనున్నది.

'రైతులను గందరగోళానికి గురిచేస్తున్న ప్రభుత్వం'



మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

జూలపల్లి : రైతుల భూసమస్యలను సాదాబైనామాల ప్రక్రియను పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రెవెన్యూలో జవాబుదారితనం కొరవడిందన్నారు. సాదాబైనామాలు మొదలై సంవత్సరకాలం అవుతున్నా రైతుల భూసమస్యలు అలాగే ఉన్నాయని విమర్శించారు. నాయకులు మీస అర్జున్‌రావు, కన్నం అంజయ్య, కంకణాల జ్యోతిబసు, ఎర్రోల్ల రాములు, అమరగాని ప్రదీప్‌కుమార్‌గౌడ్, వేముల రాజమొగిలి, సంకెండ్ల నర్సయ్య, మల్లారపు హన్మంతు, మెండె రాజన్న తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు అమరగాని గంగాధర్ కూతురు భవిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. అలాగే పెద్దాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త దాడి నాగరాజు తండ్రి కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు కాగా మృతుల కుటుంబాల సభ్యులను గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించారు.

నేడు ఎంఈవోలు, హెచ్‌ఎంల సమావేశం

పెద్దపల్లి కల్చరల్ : జిల్లాలోని మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయయులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సోమవారం చైల్డ్ ఇన్ఫో, ఇతర అత్యవసర అంశాలపై సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అమర్‌చంద్ కల్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తామన్నారు.

రాజన్న సన్నిధిలో రుద్రయాగం

● శ్రీస్వామివారికి ఘనంగా రుద్రాభిషేకం, మహాలింగార్చన

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో ఆదివారం రుద్రయాగం ఘనంగా నిర్వహించారు.

శ్రావణ చతుర్ధశి, మాస శివరాత్రి సందర్భంగా ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య నేతృత్వంలో 11 మంది రుత్విజులు, వేదపండితులు ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వ హించారు. అనంతరం శ్రావణమాస ప్రత్యేక పూజల సత్వర ఫలితం కోసం శ్రీస్వామివారి కల్యాణ మంట పంలో రుద్రయాగం నిర్వహించి పూర్ణాహుతి గావిం చారు. ఎనిమిది మంది వేద పండితులు నాగిరెడ్డి మండ పంలో వేదపారాయణం గావించారు. సాయం త్రం గం.6-30లకు శ్రీస్వామివారికి మహాలింగార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 365 మట్టి లింగా లను రూపొందించి లింగాకారంలో అమర్చారు. 365



రుద్రయాగం నిర్వహిస్తున్న అర్చకులు



మహాలింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

పిండి ప్రమిదలను లింగాకారంలో అమర్చి జ్యోతులు వెలిగించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, ఆలయ ఏఈవో ఉమారాణి, సిబ్బంది, భక్తులు ఈ సందర్భంగా శ్రీస్వా మివారిని దర్శించుకున్నారు.

పాతకక్షలతోదాడి

సుల్తానాబాద్: మండలంలోని రేగడిమద్ది కుంటలో పాతకక్షలతో దాడి జరిగి వ్యక్తి మృతిచెం దాడు. పోలీసుల కథనం ప్రకారం గొల్లపల్లికి చెంది న బొడ్డు కొమురయ్యకు అదే గ్రామానికి చెందిన తమ్మళ్ల కొమురయ్య మధ్య వారి పిల్లల విషయంలో గొడవలు జరిగి పెద్దవయ్యాయి. 18న రాత్రి మృతుడు బొడ్డుకొమురయ్య అనుకోకుండా తమ్మళ్ల కొమురయ్య ఇంటి వద్ద నుంచి వెళ్తుండగా బొడ్డుకొ మురయ్యపై కర్రతో దాడి చేయగా తలకు తీవ్రగా యమైంది. వెంటనే కుటుంబసభ్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందతూ కొము రయ్య(60)ఆదివారం మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ్మళ్ల కొమురయ్యతోపాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తల్లి మందలించిందని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలో బెత్తపు రాణి (16) అనే ఇంటర్ విద్యార్థిని తల్లి కళాశాలకు వెళ్లమని మందలించినందుకు క్రిమి సంహారక మందు తాగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెత్తపు యశోధ-శ్రీనివాస్ దంపతుల పెద్ద కూతురైన రాణి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. అయితే ఇటీవల కొంతకాలంగా కళాశాలకు వెళ్లకుండా ఇంటివద్దే ఉంటుంది. ఈ క్రమంలో తల్లి కళాశాలకు ఎందుకు వెళ్లడం లేదని మందలించింది. దీంతో క్షణికావేశానికిలోనైన విద్యార్థిని పురుగుల మందు అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రికి తరలించి వైద్యరకిత్సలు చేయిస్తున్నారు.

29న క్రీడా పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం(టీఎస్) తీర్మానించింది.

ఆదివారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ నర్సయ్య మాట్లాడుతూ పాఠశాలలో క్రీడా నిర్వహణకు క్రీడా రుసుం పెంపొందించుటకు జిల్లా విద్యాధికారి ద్వారా కృషి చేస్తానన్నారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడా దినోత్సవాన్ని ప్రతి పాఠశాల్లో విధిగా నిర్వహించి క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు జి లక్ష్మన్, సిహెచ్ సంపత్‌రావు, కె కృష్ణ, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బేడీలు వేసినందుకే కేసీఆర్‌కు అవార్డు

● సీఎల్పీ ఉపనేత టి.జీవన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసినందుకే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అవార్డు లభించిందని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టల నిర్మాణం వల్ల తాము నష్టపోతున్నామని, రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టడమే కాకుండా బేడీలు వేసి జైలుకు పంపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉందన్నారు. ఆయనకు అవార్డు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాని యెడల కనీస మద్ధతు ధరను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కొంత బోనస్‌ను అందిస్తాయన్నారు. మన ముఖ్యమంత్రి కేంద్రంపైనే నెపం మోపి తప్పించుకున్నాడని అన్నారు. వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.3 వేలు, పసుపు, మిర్చి పంటలకు రూ.10 వేలు ఉండాలని, కేసీఆరే కేంద్రానికి నివేదికలు పంపారని అన్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు పంటలు తగులబెట్టుకున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బోనస్ ఇవ్వలేదని, ఆరోపించారు. రుణమాఫీ అనేది దేశంలో మొదటిసారి కాదని, ఎప్పుడైనా ఏక మొత్తంలోనే రుణామాఫీ జరిగిందని, కేసీఆర్ విడతలవారీ రుణమాఫీ వల్ల వడ్డీలకే ఆ డబ్బుల సరిపోయాయని అన్నారు. ఖరీఫ్ ప్రారం భమైన రెండున్నర మాసాలు గడిచిందని, ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. ఏ రాష్ట్రంలోనైనా ఖరీఫ్, రబీకి ముందు ముఖ్యమంత్రి స్వయంగా ఎస్ ఎల్‌బీసీ సమావేశాలు ఏర్పాటు చేసి బ్యాంకర్లకు టార్గెట్‌లు పెట్టడంతో పాటు వారికి విశ్వాసం కలిగిస్తారని, మన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎల్‌బీసీ సమావేశాలకు హాజరు కాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదని, అవార్డు పొందిన సీఎం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. రైతులను ఆదుకునేందుకు పార్టీల కతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బల్దియా చైర్ పర్సన్ టి.విజయలక్ష్మి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్, మండల పరిషత్ ఉపా ధ్యక్షుడు గంగం మహేష్, కౌన్సిలర్లు కోర్టు శ్రీను, పుప్పాల అశోక్ కుమార్, రజనీకాంత్, ముఖేష్ కన్నా, రఘువీర్ గౌడ్, రియాజ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెళ్లి రోజునే.. తిరిగిరాని లోకాలకు

● పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

వేములవాడ టౌన్ : వరకట్న వేదింపులకు ఓ అబల బలైంది. కన్న బిడ్డను వేరే ఊరికిచ్చి పెళ్లి చేయలేక కళ్ల ముందే వుండాలనే ఆశతో కన్న కూతురిని సోంత ఊరిలోనే ఓ అబ్బాయితో గడిచిన సంత్సరం పెళ్లి చేసారు. వరకట్న వేదింపులకు భరించలేక సరిగ్గా వాళ్ల పెళ్లి రోజున్నే పురగుల మందు తాగి తిరిగిరాని లోకాలుకు వెళ్లిపోయింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన గుడిసే లింగయ్య కనుకమ్మ దంపతుల కూతురు ఆశ్విని (26)ను అదే గ్రామానికి చెందిన కొల్లపూర్ రాజయ్య బుచ్చవ్వ దంపతుల కూమారుడు రవి కుమార్‌కు రూ. 3 లక్షల కట్నం ఇచ్చి గడిచిన సంవత్సరం ఆగస్టు 19వ తేదిన వివాహం చేసారు. ఇస్తామన్నా రూ. 3 లక్షల వరకట్నం ముట్టిన ప్పటికి అదనపు వరకట్నం కోసం తరచు రవి వేదిస్తు కోడుతుండేవాడని, రవి కుమార్‌తో పాటు అత్త మామాలు కూడా అధిక వరకట్నం తీసుకురావాలని వేధించేవారిని స్థానికులు తెలిపారు. దీంతో తమ సమస్యను కన్న తల్లి దండ్రుకు చేప్పుకోలేక చేసేదేమి లేక శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహాత్యకు ప్రయత్నించింది. దీంతో గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పోందుతు శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు మృతదేహాన్ని డీఎస్పీ అవదాని చంద్రశేఖర్, టౌన్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ షేఫి పరిశీలించి మృతురాలు తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మామ, ఇద్దరు ఆడపడుచులు, మరిదిపై వరకట్న వేదింపుల కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని కరీంనగర్ తహసీల్దార్‌తో శవపంచానామ చేయించి కేసు పరిశీన చేస్తున్నట్లు డీఎస్పీ చంద్రశేఖర్ తెలిపారు.

26న సబ్ జూనియర్స్ జూడో జట్టు ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో 26న నగరంలోని మంకమ్మతో టలోని సాయిమానేరు పాఠశాలలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు సబ్‌జూనియర్స్ బాలబాలికల జూడో జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డిలు తెలి పారు. అండర్-11 నుంచి అండర్-15 వయస్సు మధ్య క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు.

25 కేజీలలోపు నుంచి 55 కేజీలలోపు విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిలా స్థాయిలో రాణించిన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తిగల క్రీడా కారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డులతో ఉదయం 11 గంటలకు సాయి మానేరు పాఠశాలలో రిపోర్టు చేయాలని, ఇతర వివరాలకు 9949830494 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

డెంగ్యూ వ్యాధి లక్షణాలతో వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని మచినపెల్లి గ్రామానికి చెందిన రోమాల సతీష్ (25) డెంగ్యూ వ్యాధి లక్షణాలతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పట్టణంలో హమాలీ పనిచేసేవాడు. గత 15 రోజుల క్రితం జ్వరం రాగా పట్టణంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స తీసుకొని జ్వరం తగ్గకపోవడంతో హైద్రాబాద్‌లోని గాంధీ అస్పత్రిలో వారం రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు.

పత్తి మందు పిచికారి చేస్తూ వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలలోని కోరెపెల్లి గ్రామానికి చెందిన బౌతు యాదగిరి (45) పత్తి మందు కొడుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఆదివారం ఉదయం పత్తి చేనుకు మందు పిచికారి చేస్తున్న సమయంలో తీవ్ర అస్వస్తతకు గురయ్యాడు.

గమనించిన కుటుంబీకులు హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య భాగ్యలక్ష్మీ, ఇద్దరు పిల్లలున్నారు.

వృద్ధురాలి దారుణ హత్య



హత్యకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సీఐ

కొడిమ్యాల : మండలంలోని తిర్మాలాపూర్ అనుబంధ గ్రామమైన దమ్మయ్యపేట గ్రామానికి చెందిన బొజ్జె రాజమల్లవ్వ(70) వృద్ధురాలిని గుర్తతెలియని వ్యక్తులు హత్య చేశారు. మంచంలో పడుకొని ఉన్న రాజమల్లవ్వ మెడపై ఆయుదంతో గుర్తు తెలియని వారు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, గ్రామస్థులు పోలీసులు తెలిపారు. హత్య సంఘటన స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ కర్ణాకర్ పరిశీలించారు. మృతురాలి కూతురు తుపాకుల లక్ష్మీ పిర్యాదు మేరకు మల్యాల సీఐ కృపాకర్ ఆధ్వర్యంలో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

ఆకతాయిపై కేసు నమోదు

ఓదెల: మండలంలోని పొత్కపల్లికి చెందిన సుస్మిత అనే వివాహిత పట్ల ఫోన్‌లో వేధింపులకు గురిచేస్తున్న పర్లపల్లి రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు పొత్కపల్లి ఏఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె తల్లిగారి గ్రామమైన వీణవంక మండలం కనపర్తికి చెందిన పర్లపల్లి రమేస్ తన స్మార్ట్ ఫోన్‌ద్వారా సుస్మిత వాట్సప్‌కు అలాగే భర్త రంజిత్ వాటప్స్‌కు అసభ్యమేసేజ్‌లు చేస్తూ భార్యభర్తలను వేధింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. ఈ మేరు బాధితురాలి ఫిర్యాదు మేరకు రమేష్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నోట్‌బుక్స్ పంపిణీ

లక్ష్మీనగర్: గోదావరిఖని కాకతీయనగర్‌లోని ఎస్సీ కాలనీలో నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 40మంది నిరుపేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, సంస్థ వ్యవస్థాపకుడు పల్లెర్ల రమేష్ గౌడ్ నాయకులు బాలరాజ్‌కుమార్, మేకల పోషం, మురళి, రమేష్, కనుకుంట్ల సమ్మయ్య, నవీన్, మహేందర్ పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ అందజేస్తున్న నీడ సభ్యులు

పార్టీకోసం శ్రమించే కార్యకర్తకు గుర్తింపు



అక్బర్‌అలీని సన్మానిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

యైటింక్లయిన్‌కాలనీ : పార్టీ కోసం శ్రమించే కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపునిస్తుందని పట్టణ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన అక్బర్ అలీ సన్మాన కార్యక్రమం ఆదివారం స్థానిక భవాని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పార్టీలో చిన్నస్థాయి నుంచి ప్రజాప్రతినిధులుగా, మంత్రులుగా ఎదిగిన నాయకులు ఎందరో ఉన్నారని, క్రమశిక్షణతో పనిచేసేవారికి ఏనాటికైనా పదవులు వరిస్తాయని తెలిపారు. సెంటిమెంట్‌తో గెలిచిన టీఆర్ఎస్ ప్రజలను మాయమాటలతో మభ్య పెడుతుందని, ఇచ్చిన హామీల్లో ఏఒక్కటి సక్రమంగా నెరవేర్చలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈసందర్భంగా అక్బర్‌అలీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీసీసెల్ జిల్లాఅధ్య క్షుడు రమేష్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు గుండేటి రాజేష్, కార్పొరేటర్ సుశీలారాజిరెడ్డి, దామోదర్‌రావు, సంపత్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, శివలింగు, మార్కరాజు, రజియాబేగం, కిషన్, సంతోష్, అన్వర్, బానేష్‌లతోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాల పెంపులో టీబీజీకేఎస్ కృషి లేదు

గోదావరిఖని: సింగరేనిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలతో టీబీజీకేఎస్ కృషి లేదని సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ)చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బడికెల రాజలింగం, వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి కుమారస్వామి, నాయకులు ధర్మపురి, విజయ్‌మోహన్, రవీందర్‌రెడ్డి, గడ్డం శేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాము చేసిన కృషి వల్ల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరిగాయని టీబీజీకేఎస్ చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులే లేరని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించినప్పుడు వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, బీఎంఎస్ జాతీయ కార్మిక సంఘాలు కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌పీసీ వేతనాలు పెంచడంతో పాటు సింగరేణిలో జరుగుతున్న అవకతవకలు, బొగ్గు నిల్వలపై తప్పుడు సమాచారం, ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర కార్మికశాఖ, బొగ్గు గనుల శాఖ మంత్రిని కలిసి చేసిన విజ్ఞప్తికి స్పందించి వేతనాలు పెంచాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గోదావరిఖని: ఆదివారం స్థానిక ఎఫ్‌సీఐ ఔతమినగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.25లక్షల చెక్కును లబ్ధిదారుడు దొడ్డపల్లి సుమంత్‌కు ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోదాటి తిరుపతి, కార్పొరేటర్ వడ్లూరి రవి, నాయకులు కిషన్‌రెడ్డి, బక్కి కిషన్, అహ్మద్‌బాబు, రత్నాకర్, బొల్లెన శ్రీధర్, శ్రావణ్ పాల్గొన్నారు.



లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగించాలి

- ‘ఖని’లో ఘనంగా రాజీవ్ 73వ జయంతి
- నివాళులర్పించిన నాయకులు

కళ్యాణ్‌నగర్: రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగించాలని, ఆయన అడుగుజాడల్లో నడువాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బడికెల రాజలింగం, కార్పొరేషన్ అధ్యక్షుడు కాల్వ లింగస్వామి అన్నారు. రాజీవ్ గాంధీ 73వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నగరఅధ్యక్షుడు కాల్వ లింగస్వామి ఆధ్వర్యంలో జీఎం కాలనీ వద్దకు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, తానిపర్తి గోపాల్‌రావు, పీచర శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, ఎంపీ ముస్తాఫా, వంగ శ్రీనివాస్‌గౌడ్, కొలని వెంకట్‌రెడ్డి, తిప్పారపు శ్రీనివాస్, ఎం రవికుమార్, నాయిని ఓదెలు, ఎంచర్ల మహేష్, కొప్పుల శంకర్, సుతారి లక్ష్మణ్‌బాబు, దారకు మార్, గడ్డం శేఖర్, గట్ల రమేష్, పీకఅరుణ్‌కుమార్, రఘుపతిరెడ్డి, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

పాలకుర్తి: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం బసంత్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ జయంతి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల అనీల్, గంగమ్మ, అయూబ్, కనకయ్య, కేల్‌దాన్, గౌసియా, సమ్మయ్య, కేదార్ పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: దివంగత మాజీప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని ఆదివారం కాలనీ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. స్థానిక భవాని ఫం క్షన్‌హాల్‌లో కార్యక్రమంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. నేడు దేశం శాస్త్ర, సాంకేతికరంగాల్లో పురోభివృద్ధి వెనక రాజీవ్‌గాంధీ వేసిన పునాదులే కారణమని నాయకులు పేర్కొన్నారు. పట్టణాధ్యక్షుడు గుండేటి రాజేష్, కార్పొ రేటర్ మారెల్లి సుశీలారాజిరెడ్డి, నాయకులు అక్బర్‌అలీ, సంపత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, అన్వర్, రాము, మార్కరాజు, రాము, ప్రశాంత్, సాగర్, శేఖర్‌లు పాల్గొన్నారు.



బసంత్‌నగర్‌లో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ట్రేడ్స్‌మెన్‌లను అన్ని విధాల ఆదుకుంటాం



సమావేశానికి హాజరైన ట్రేడ్స్‌మెన్

యైటింక్లయిన్‌కాలనీ: ట్రేడ్స్‌మెన్‌లకు అండగా ఉండి సమస్యలు పరిష్కరించేలా కృషిచేస్తామని యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి శేషయ్య హామీ ఇచ్చారు. శనివారం రాత్రి స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ఆర్జీ-2 ట్రేడ్స్‌మెన్‌ల సమావేశంలో శేషయ్య మాట్లాడారు.

ఏఐటీయూసీ హయాంలో అండర్‌గ్రౌండ్‌లో పనిచేసే ఫిట్టర్, ఎలక్ట్రిషియన్లకు సీనియారిటీ ప్రాతిపదికన ఓసీపీలను బది లీ చేసేలా ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయిన సూపర్‌వైజర్స్, ఫిట్టర్, ఎలక్ట్రిషి యన్లకు నష్టం వాటిల్లకుండా అదే డిసిగ్నేషన్ వర్తిం పజేస్తూ సర్ఫేస్‌లో అవకాశం కల్పించినట్టు శేషయ్య తెలిపారు.

క్యాడర్‌స్కీం సాధించిన ఘనత ఏఐటీయూసీ దేనన్నారు. టీబీజీకేఎస్ హయాంలో అండర్‌గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయిన ట్రేడ్స్‌మెన్ సర్ఫేస్‌లో జనరల్ మజ్దూర్‌గా ఇస్తుండడంతో డిసిగ్నేషన్ కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నట్టు శేషయ్య తెలిపారు. ట్రేడ్స్‌మెన్ ప్రమోషన్ పాలసీని మెరుగుపరుచుతామని హామీని టీబీజీకేఎస్ నాయకులు నిలుపుకోలేదన్నారు. 30శాతం లాభాలవాటా కార్మికులకు చెల్లించాలని శేషయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రకాష్, అన్నారావు, రాజారత్నం, శ్యాంసన్, వెంకట్రావ్, సత్యనారాయణ, ప్రభాకర్ సదానందం, తిరుపతి, మహేందర్, సాగర్, కనకయ్యలతో పాటు ట్రే డ్స్‌మెన్ పాల్గొన్నారు.

‘టెంట్‌హౌస్ యజమానులకు అండగా ఉంటా’



టెంట్‌హౌస్ సహకార సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణ్‌నగర్: టెంట్‌హౌస్ యజమానులకు అండగా ఉంటానని ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. ఆదివారం గోదావరిఖని ఎల్‌బీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గోదావరిఖని టెంట్‌హౌస్ సహకార సంఘం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా టెంట్‌హౌస్‌లు ఏర్పాటు చేసుకుని జీవించడంతో పాటు మరికొంత మందికి కూడా యజమానులు ఉపాధి అవకాశం కల్పించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమం లో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఫ్లోర్ లీడర్లు ముప్పిడి సత్యప్రసాద్, మహంకాళి స్వామి, రావుల రాజేందర్, టెంట్‌హౌస్ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేష్‌గౌడ్, పంజా శ్రీనివాస్, కాసర్ల సంపత్, ఎం మునీర్, అంకూస్, కృష్ణమాచారి, పూర్ణ చందర్, లక్ష్మణ్, రాములు, సంపత్, రమేష్, సీహెచ్ మొగిలి, మంచికట్ల బిక్షపతి పాల్గొన్నారు.

ఘనంగా సీనియర్ సిటీజన్ డే

లక్ష్మీనగర్: గోదావరిఖని సీనియర్ సిటీజన్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తిలక్‌నగర్‌లోని నిత్యాన్నదాన వేదిక వృద్ధాశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. టీఆర్ఎస్ నాయకుడు నీరటి శ్రీనివాస్, బీజేపీ నాయకుడు అక్షర మల్లేష్ నాయకులు అన్వేష్, వెంకటేష్, హసీనా, సరిత, మాదరి, షబానా, పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై కృతజ్ఞతలు

సింగరేణిలో కార్మిక చట్టాలు అమలు చేయించాలని విజ్ఞప్తి

గోదావరిఖని: సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయను ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచేందుకు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చినందుకు దత్తాత్రేయకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా సింగరేణిలో 15సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని, యాజమాన్యం వారికి కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని తెలిపారు.

కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం, హైపవర్ కమిటీ సూచించిన వేతనాలు, బోనస్ ఇప్పించాలని, జాతీయ సెలవులు, పండుగ సెలవులు వర్తింపచేయాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని, మహిళా కార్మికులకు ప్రసూతి కోసం సెలవులు కల్పించాలని దత్తాత్రేయకు విన్నవించారు.



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

దత్తాత్రేయను కలిసిన వారిలో బీఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, రఘు, ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు ఏ వెంకన్న, ప్రధాన కార్యదర్శి కే శంకర్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఎస్‌కే యాకూబ్ పాల్గొన్నారు.

ఎన్ఐఆర్డీ శిక్షణకు వెళ్ళిన సర్పంచ్ శైలజ

మంథని: నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రూరల్ డిపార్టుమెంట్ శిక్షణకు పెద్దపల్లి జిల్లా నుంచి మంథని సర్పంచ్ పుట్ట శైలజ హాజరవుతున్నారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు స్వచ్ఛ గ్రామ పంచాయతీ - స్వచ్ఛ నిధుల సేకరణ అనే అంశం పై పంచాయతీరాజ్ శాఖ శిక్షణ ఇవ్వనుంది. ఈ శిక్షణలో సర్పంచ్ శైలజ పాల్గొననున్నారు.



ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వం

● **బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్**

కమాన్‌పూర్ : రాష్ట్ర ప్రభుత్వం బీసీల కార్పొరేషన్ రుణాలు అమలుచేయక ప్రకటనలకే పరిమితమవుతుందని బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నలవెల్లి శంకర్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటు బీసీలపై కపటప్రేమ చూపిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ల కాలం పూర్తయినా బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కాలేదని, 2015-16లో ఎంపికచేసిన లబ్ధిదారులకు ఇప్పటికీ సబ్సిడీ సొమ్ము విడుదల చేయలేదన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక ప్రకటించ లేదన్నారు. దీంతో సబ్సిడీ రుణాలపై ఆశలు పెంచుకున్న నిరుద్యోగులు నిరాశకు గురువుతున్నారన్నారు. ఇప్పటికైనా రుణాలను మంజూరు చేయాలని లేనియెడల ఆందోళన చేపడతామని అన్నారు.

కేసీఆర్‌కు పురస్కారంపై హర్షం

మంథని: సీఎం కేసీఆర్‌కు వ్యవసాయ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించడంపై ఎమ్మెల్యే పుట్ట మధు, సర్పంచ్ పుట్ట శైలజ, జెడ్పీటీసీ మూల సరోజన, ఎంపీపీ ఏగోళపు కమల శంకర్‌గౌడ్, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మూల పురుషోత్తంరెడ్డిలు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా కేసీఆర్ 24 గంటల ఉచిత వ్యవసాయ కరెంట్, రుణ మాఫీ, వచ్చే యేడు నుంచి ఎకరాలకు రూ. 4 వేలు పెట్టుబడి కింద, ప్రాజెక్టుల నుంచి సాగునీళ్ళు, సబ్సిడీ పై ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

ప్రదర్శనను విజయవంతం చేయండి

కమాన్‌పూర్ : బ్రాస్‌బ్యాండ్ వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఈనెల 22న బ్రాస్‌బ్యాండ్ యూనియన్ వర్కర్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రదర్శనను విజయవంతం చేయాలని మంథని నియోజకవర్గం కన్వీనర్ పి.బొంద్యాలు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతు బ్రాస్‌బ్యాండ్ వృత్తిదారులను కళాకారులుగా గుర్తించి ఉచిత బీమా, ఈఎస్ఐ, బ్యాండ్‌ల కొనుగోలు కోసం సబ్సిడీ రుణాలు, 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ప్రదర్శనకు మండలంలోని బ్రాస్‌బ్యాండ్ వృత్తిదారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి.స్వామి, టిశ్రీనివాస్, కె.శ్రీనివాస్, నారాయణ, కొమురయ్య, లక్ష్మణ్, మెండయ్య ఉన్నారు.

రిక్వెస్ట్ బస్‌షెల్టర్ ప్రారంభం

మంథని: పట్టణ శివారులోని బస్ డిపో వద్ద రిక్వెస్ట్ బస్ షెల్టర్‌ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సౌభాగ్యం ఆదికేశవ్ ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం రూ.60 వేలు ఖర్చు చేసి బస్ షెల్టర్ నిర్మించడంపై ఆయన అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట శైలజ, ముక్తా శ్రీనివాస్, ఇల్లెందుల కిషోర్‌కుమార్, కేశెట్టి కిషన్‌కుమార్, రాచర్ల తిరుమల, కుక్కడపు రాజశివప్రసాద్, భూలక్ష్మి, సముద్రాల సురేష్‌కుమార్, వొల్లాల వెంకన్న, గంప భ్రమరాంభిక, కుక్కడపు రామయ్యలు పాల్గొన్నారు.

మండపాలకు విద్యుత్ కనెక్షన్ అనుమతి తప్పని సరి

- బేగంపేట్ సెక్షన్: ఏఈ హరీష్

మంథని(రామగిరి): గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని బేగంపేట్ సెక్షన్ ఏఈ హరీష్ ఆదివారం ఒక ప్రకటన కోరారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే ప్రతి మండపాల్లో 250 వాట్స్‌కు రూ.500, 500 వాట్స్‌కు రూ.1000, 500 మించిన వాడకం ఉన్నట్లైయితే రూ. 1500 చొప్పున డీడీల రూపంలో చెల్లించి అనుమతి పొందాలని సూచించారు. లేని పక్షంలో మండపాల్లో విద్యుత్ సౌకర్యాన్ని నిలిపివేస్తామని పేర్కొన్నారు. ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి మండపానికి తీసుకొనే విద్యుత్ కనెక్షన్‌కు అనుమతి పొందాలని సూచించారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



సెంటినరీ కాలనీ, ముత్తారం, మంథనిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

మంథని: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను మాజీ మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సాంకేతిక రంగంలో దేశాభివృద్ధి కోసం రాజీవ్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నేతలు శశిభూషన్‌కాచే, కొత్త శ్రీనివాస్, అజీం, నూకల బానయ్య, సెగ్గెం రాజేష్, భాగ్యలక్ష్మి, తిరుపతి, పోలు శివ, గోటికార్ కిషన్‌జీ, శివ, ఆరెల్లి కిరణ్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌లో...

కమాన్‌పూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో ఆదివారం కమాన్‌పూర్ మండల యువజన కాంగ్రెస్, మైనార్టీసెల్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రావ్, లల్లూ, తాజ్. అఫ్రోజ్ ఖాన్, నిజాం, మెయిన్, సాజీద్, సోహై, రఫీఖ్, ముజా హిద్, కోల నర్సాగౌడ్, రాజేందర్ పాల్గొన్నారు.

ముత్తారంలో...

ముత్తారం: మండలంలోని కేశనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన కూడలిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

కేక్ కట్ చేసి గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, చంద్రమౌళి, వీరేందర్, గోపి, రాజాబాబు, మహేందర్ పాల్గొన్నారు.

రామగిరిలో...

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని సెంటినరీకాలనీ, లద్నాపూర్‌లో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం స్వర్గీయా రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీపాధభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొమరినేని మనోహర్‌రావు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి ఆర్పించారు. కార్యక్రమంలో బివి స్వామి గౌడ్, తొట్లతిరుపతియాదవ్, వనంరాంచందర్ రావు, శ్రీనివాస్, కె. లక్ష్మి, పోచం, భూమన్న, సాయి, నరేష్, హమీద్, కన్నూరి నర్సింగం పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మకొలుపు



ముత్తారం: కేశనపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని దరియాపూర్‌లో ఘనంగా ఆదివారం పోచమ్మకొలుపులను నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున బోనాలతో పోచమ్మ విగ్రహల వద్ద మొక్కలు చెల్లించుకున్నారు. అలాగే జెడ్‌పీటీసీ చొప్పరి సదానందం, మంథని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్ట శైలజలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఫ్లోర్ బాల్ క్రీడాకారులకు శిక్షణ



శిక్షణలో క్రీడాకారులు, నిర్వాహకులు

మంథని: జిల్లా ఫ్లోర్‌బాల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ఆర్ గార్డెన్స్‌లో క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని తెలంగాణ జాగృతి సంస్థ మంథని డివిజన్ అధ్యక్షుడు కర్రు సురేష్ ఆదివారం ప్రారంభించారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అండర్-14, 17 జిల్లా జట్టులకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధికార ప్రతినిధి సదానందం, పెద్దపల్లి-సిద్దిపేట జిల్లాల ఫ్లోర్‌బాల్ అసోయేషన్ల కార్యదర్శులు మాలోత్ మురళీనాయక్, బూట్ల రాజమల్లయ్య, డివిజన్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

మంథని: పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రఘుబాబు, అసోసియేట్ అధ్యక్షుడిగా అరుణ్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సుహాసిని, మహిళా కార్యదర్శిగా ప్రేమలతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సురేష్, రాజమల్లయ్య, ఓదెలు, శ్రీధర్‌బాబు, నాగేశ్వర్‌రావు, రామస్వామి, సతీష్ పాల్గొన్నారు.

అడవి శ్రీరాంపూర్‌లో కార్డన్‌సెర్చ్

ముత్తారం: మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఉదయం మంథని సీఐ నటేష్‌గౌడ్, ముత్తారం ఎస్ఐ చుంచు రమేశ్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి పోలీస్‌లు తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని ఏడు ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మంథని, ముత్తారం, రామగిరి, పోలీస్‌లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని కల్వచర్లలో ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన బూస అనుసూర్య కుటుంబానికి రూ.17 వేలు, ప్రమాదంలో గాయపడిన రాజమ్మకు రూ.12 వేల చొప్పున ఆదివారం టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టే రమేశ్‌పటేల్ సీఎంపీఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, దేవశ్రీనివాస్, మోహన్,ఆసంతిరుపతి, వెము కనకయ్య పాల్గొన్నారు.

మంథనిలో

మంథనిరూరల్: అక్కెపల్లికి చెందిన కుంభం రవీందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరుగగా అతని చికిత్స కోసం మంజూరైన రూ.38 వేల చెక్కును సర్పంచ్ శైలజ బాధితుడి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కనవేన శ్రీనివాస్, సూడం రాజేశంలు పాల్గొన్నారు.

మండల అధికారుల ఫోన్ నంబర్లు

మంథని	
ఆర్డీవో	7995070705
తహసీల్దార్	7995070741
సీఐ	9440795150
ఎస్ఐ	9440795159
ఎంపీడీవో	9989930744
ఎంఈవో	9490863482
ఈజీఎస్ఏపీవో	7095516073
ఐకేపీ ఏపీఎం	9652404942
ఐబీ జేఈ	9959651148
ఆర్టీసీ డీఎం	9959225923
డాక్టర్	9160305534
పీఆర్ ఏఈ	9703608343
ముత్తారం	
తహసీల్దార్	7995070745
ఎంపీడీవో	7095516583
వైద్యాధికారి	8897962423
విద్యాధికారి	8897402224
ఐకేపీ ఎపీఎం	9652404996
ఏపీవో	7095515949
వ్యవసాయ అధికారి	7288894159
ఎస్ఐ	9440795162
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660458
కమాన్‌పూర్	
తహసీల్దార్	7995070737
ఏవో	7288894158
ఎంఈవో	9490126521
ఎస్సై	9440795158
పశువైద్యాధికారి	7330848480
వైద్యాధికారి	9963217732
ఎంపీడీవో	9989930738
రామగిరి	
తహసీల్దార్	9440526344
ఏవో	7013366737
ఏఈ	8333923883
ఏంఈవో	9912232062
ఎస్ఐ	9948533656
ఆర్జీ-3 జీఎం	9491144266
ఏపీఏ జీఎం	9491144295
ఎస్‌వోటూ జీఎం	9491144335

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

గోదావరిఖని	99854 11290	కళ్యాణ్‌నగర్	9985466605
కోల్‌సిటీ	97046 78933	జ్యోతినగర్	98662 89001
కోల్‌సిటీటౌన్	98495 33246	అంతర్గాం	94902 96195
లక్ష్మీనగర్	93466 08052	పాలకుర్తి	90003 43990
		యైటింక్లయిన్‌కాలనీ	88011 36441

ఆంధ్రజ్యోతి
గోదావరిఖని
సోమవారం 21 ఆగస్టు 2017
జ్యోతినగర్ [illegible] యకాలనీ

జేఎంఈటీల సమస్యలు పరిష్కరించాలి

● గట్టయ్య, సీతారామయ్య

గోదావరిఖని: సింగరేణిలో పని చేస్తున్న జూనియర్ మైనింగ్ ఇంజినీర్స్ ట్రైనీ(జేఎంఈటీ)లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్ష, కార్యదర్శులు వై గట్టయ్య, వీ సీతారామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జేఎంఈటీల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఓవర్‌మెన్ ట్రైనీలుగా పని చేస్తున్న మైనింగ్ డిప్లో హోల్డర్లకు ట్రైనింగ్‌పూర్తయిన తరువాత ఓవర్‌మెన్‌సర్టిఫికెట్ ఆధారంగా రెండేళ్లకు 'బీ' గ్రేడ్ ఇవ్వాల్సి ఉండగా ఆరు సంవత్సరాలకు 'సీ' గ్రేడ్‌లో షార్ట్‌ఫైరర్, మైనింగ్ సర్దార్ పనులు చేయిస్తున్నారని విమర్శించారు. తమ హయాంలో 'బీ' గ్రేడ్ ఇప్పిస్తే టీబీజీకేఎస్ పోగొట్టిందని ఆరోపించారు. అంతేకాకుండా మైనింగ్ సిబ్బంది మెడికల్ అన్‌ఫిట్ అయితే సుటబుల్ జాబ్ ఇవ్వడం రద్దు చేశారన్నారు.

టీబీజీకేఎస్ అసమర్థత వల్ల జేఎంఈటీలు తమ హక్కులను కోల్పోయారని వారు వాపోయారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి జేఎంఈటీలకు పాతపద్ధతిలో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ప్రధాన కార్యదర్శి డీ శేషయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు వేల్పుల నారాయణ, ఆర్‌జీ-1 కార్యదర్శి మడ్డి ఎల్లయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

సంతోష్‌నగర్‌లో కార్డన్‌సెర్చ్


బెల్ట్‌షాప్‌లో మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

యైటింక్లయిన్‌కాలనీ: టూటౌన్ పోలీసులు ఆదివారం సంతోష్‌నగర్‌లో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సీఐ దేవారెడ్డి నేతృత్వంలో నాలుగు జట్లుగా ఏర్పడి ఉదయం 7 నుంచి 9.30 వరకు సంతోష్‌నగర్‌లో ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. అద్దెకు ఉంటున్న వారి వివరాలను సేకరించారు. వాహనాల పత్రాలను పరిశీలించారు. అనుమానితుల ఇండ్లు, పాత నేరస్థుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీచేసి ప్రస్తుతం ఏం చేస్తున్నారని ఆరాతీశారు. కార్డన్‌సర్చ్‌లో భాగంగా ఓబెల్ట్‌షాప్‌లో మద్యంను స్వాధీనం చేసుకున్నారు. ఉదయాన్నే బెల్ట్‌షాప్‌లో మద్యం సేవిస్తున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 9ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు, బెల్ట్‌షాప్ నిర్వాహకుడి రవీందర్‌పై కేసునమోదు చేశారు. ఈతనిఖీల్లో ఎస్సైలు నాగేశ్వరరావు, భాస్కర్‌రావు, కరీం బేగ్, వెంకటేశ్వర్లు, మధుసూధన్‌రావులతోపాటు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపల్లిలో అనుమానాస్పద మృతి

అంతర్గాం: బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధి మర్రిపల్లి గ్రామానికి చెందిన రాగుల మొండయ్య(55) శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని అంతర్గాం హెడ్‌కానిస్టేబుల్ వీరాజేందర్ తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

లక్ష్మీనగర్: గోదావరిఖనిలక్ష్మీనగర్‌లోని గణేష్ ఆసుపత్రిలో ఆదివారం మమత మెడికల్ కళాశాల సౌజన్యంతో నిర్వహించిన ఉచిత ఎంబీడీ(ఎముకల బలహీనత)వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎముకల వైద్యులు జీ సుమన్‌బాబు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు తగిన సలహాలు, సూచనలు అందజేశారు.

యువకుడి ఆత్మహత్య

కోల్‌సిటీ: గోదాఆవరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన ఈగ కిశోర్ (35) ఆదివారం తెల్లవారుజామున ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కిశోర్ కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కిశోర్ సోదరుడు ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

నియామకం

కళ్యాణ్‌నగర్: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) జిల్లా అధ్యక్షునిగా గోదావరిఖనికి చెందిన మహ్మద్ సాబీర్‌హుస్సేన్‌ను నియమిస్తూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుతారి శివరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పేద ప్రజల కోసం పూలే, అంబేద్కర్ ఆలోచన విధానంతో పని చేయాలని సూచించారు. కాగా తనను అధ్యక్షునిగా నియమించిన కుతాడి శివరాజ్, కమిటీ సభ్యులకు సాబీర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

వేతనాలు పెంచడం హర్షనీయం

గోదావరిఖని: సింగరేణి ఎక్స్‌ప్లోరేషన్‌లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డుల వేతనాలు పెంచడం హర్షనీయమని తెలంగాణ మల్టీపుల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆర్‌జీ-1 ఎక్స్‌ప్లోరేషన్‌లో సెక్యూరిట సిబ్బంది సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీసివాస్ మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి కృషి వల్ల వేతనాలు పెరిగాయాన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 18న సింగరేణి సీఎండీ వేతనాల పెంపుపై సర్క్యులర్ జారీ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్‌లు రాజశేఖర్, రవి, దామోదర్, కృష్ణా, సంపత్‌గౌడ్, రవి, రాయమల్లు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు


అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

లక్ష్మీనగర్: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్‌లోని జనగామ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకుని ఆదివారం మహన్యాస పూర్వక లఘు రుద్రాహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు రుద్రభట్ల హన్మయ్యశర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆడబత్తుల మల్లేషం, పాలక మండలి చైర్మన్ జనగామ చంద్రయ్య, కార్పొరేటర్ జనగామ నర్సయ్య, నాయకులు కృష్ణారెడ్డి, లింగయ్య, మాధవరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు ప్రపంచ జానపద దినోత్సవం

కళ్యాణ్‌నగర్: ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖని ఆర్కే గార్డెన్‌లో టీఆర్ఎస్ నాయకుడు కోరకంటి చందర్ ఆధ్వర్యంలో 'జానపద కళా ఉత్సవాన్ని' నిర్వహించనున్నట్టు సీనియర్ కళాకారుడు దామెర శంకర్ తెలిపారు. వందమంది కళాకారులచే వంద నిమిషాలు వివిధ కళలను ప్రదర్శించనున్నారని, తెలంగాణ ప్రాంతంలోని గుస్సాడి, లంబాడి, డప్పు, కోలాటం, చిరుతల, బోనాల, జానపద నృత్యాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాభిమానులు, పోషకులు, కళాకారులు విజయవంతం చేయాలని కోరారు.

సినిమా గైడ్

రాజేష్	: లై
ఊర్వశి	: జయజానకినాయక
శ్రీనివాస	: నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	: ఫిదా

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

లక్ష్మీనగర్: కేరళలోని అలిప్పిలో ఈ నెల 14 నుంచి 19వరకు జరిగిన 42వ జాతీయస్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోదావరిఖనికి చెందిన 63కిలోల విభాగంలో ఎన్ సుప్రియ ప్రతిభ కనబరిచి బ్రాంజ్‌మెడల్ సాధించింది. అలాగే సుల్తానాబాద్‌కు చెందిన ఎం శ్రీవాణి, 47కిలోల విభాగంలో సిల్వర్ మెడల్,ఎం సమ్మక్క 72కిలోల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించింది. అలాగే సబ్ జూనియర్స్ టీమ్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు.

24రాష్ట్రాల నుంచి 900మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 8మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా క్రీడాకారులు పతకాలు సాధించడంపై కోచ్ శారదతో పాటు ఇతర క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్టీ బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీలో

దళారులను నమ్మొద్దు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ఎస్టీ బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీలో దళారులను నమ్మి మోసపోవద్దని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పంతులు నాయక్ సూచించారు. ఆదివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సింగరేణి ఇటీవల 665 బదిలీఫిట్టర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఈఅవకాశాన్ని గిరిజన యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 80%ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల వారితో, 20% ఇతర తెలంగాణ జిల్లాల వారితో భర్తీ చేయనున్నట్టు పంతులునాయక్ తెలిపారు. 1993లో ఎస్టీ బ్యాక్‌లాక్ పోస్టులకు నోటిఫికేషన్ తర్వాత వేయలేదని, అసోసియేషన్ తీవ్రంగా కృషి ఫలితంగానే నోటిఫికేషన్ వెలువడినట్టు పంతులునాయక్ తెలిపారు. దీనికి తమకు సహకరించిన రాజకీయ, కార్మికసంఘాలకు, నాయ కులకు పంతులునాయక్ ధన్యవాదాలు తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వారికి అసోసియేషన్ శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈవిలే కరుల సమావేశంలో లైజనింగ్ ఆఫీసర్ హిరియానాయక్, నాయకులు శంకర్‌నాయక్, రాముడు, మోతీలాల్, వినాయక్, శ్రీనివాస్‌నాయక్, తిరుపతిలు పాల్గొన్నారు.

చిన్న వర్షానికే చిత్తడైన కార్పొరేషన్ రోడ్డు


బురదమయంగా మారిన ఫైర్‌స్టేషన్‌కు వెళ్లే దారి

కళ్యాణ్‌నగర్: అవసరం లేని చోట్ల రోడ్లు వేసే కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రజలకు అత్యవసరమయ్యే చోట రోడ్లు వేయాలంటే వారికి కష్టతరంగా మారింది. అగ్ని ప్రమాదాలు జరిగితే గోదావరిఖని ఫైరింజన్ వాహనం బయటకు వెళ్లలేని దుస్థితి ఇది. మూడు సంవత్సరాలుగా గోదావరిఖని ప్రభుత్వాసుపత్రి పక్కన నిర్మించిన ఫైర్ స్టేషన్‌కు దారి ఉన్నా అది వర్షం పడితే చిత్తడిగా మారుతుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్డు మొత్తం బురదమయంగా మారింది. అగ్నిమాపక సిబ్బంది కూడా రోడ్డు నిర్మించాలని కార్పొరేషన్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే సిబ్బంది సరైన సమయానికి వెళ్లలేక ఆస్తులు బుగ్గిపాలవుతున్నాయి. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

ధర్మారం : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా రాజీవ్‌గాంధీ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి లక్ష్మణ్, రెవెళ్ల తిరుపతి, తోడేటి చందు, మహిపాల్, బెక్కం జనార్ధన్, వేణు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే..

● అధ్వానంగా అనుబంధ రహదారులు
● పట్టించుకోని పాలకులు


బురదమయంగా ర్యాకల్‌దేవుపల్లి-నర్సాపూర్ రోడ్డు

ఎలిగేడు : గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు కేటాయిస్తున్నా ఆశించిన మేర ప్రగతి కనబడటంలేదు. చిన్నపాటి వర్షానికే అనుబంధ రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలిగేడు మండలంలోని పలు గ్రామాల్లో గల అనుబంధ రహదారులు చినుకు పడితే బురదమయవుతున్నాయి. గుంతలతో అధ్వానంగా మారుతూ తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఆయా గ్రామాలకు వెళ్లేందుకు, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులకోసం వెళ్లడానికి ఈ రహదారులు పూర్తిగా ఆధ్వానంగా మారి నరకాన్ని తలపింపజేస్తున్నాయి. మరో మార్గం మీదుగా వెళ్లతూ అదనంగా దూర ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ రహదారులు నిర్మాణమైతే దూరం తగ్గి మెరుగైన ప్రయాణ సౌకర్యం కలుగుతుంది. అధ్వాన్నంగా ఉన్న అనుసంధాన రహదారులను అభివృద్ధి చేయాలని పలుమార్లు మొరపెట్టుకున్నా ఎలాంటి ఫలితం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టితోనైనా ఈ రహదారులు నిర్మాణానికి నోచుకోవడం లేదు. రహదారుల నిర్మాణం చేస్తామని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదు.

● అనుబంధ రహదారులు ఇవే..

ర్యాకల్‌దేవుపల్లి-సుల్తానాబాద్, నర్సాపూర్-ర్యాకల్‌దేవుపల్లి, శివపల్లి-నర్సయ్యపల్లి, బుర్హాన్‌మియాపేట-నారాయణపల్లి, బుర్హాన్‌మియాపేట-సుల్తాన్‌పూర్, ధూళికట్ట-కోనరావుపేట, ర్యాకల్‌దేవుపల్లి-ధూళికట్ట, సుల్తాన్‌పూర్-బహదుర్‌ఖాన్‌పేట, లాలపల్లి-వెదురుగట్టు, ముప్పిరితోట-లోకపేట గ్రామాల్లోని అనుసంధాన రహదారులు చిన్నపాటి వర్షానికి చిత్తడవుతూ నడిచేందుకు ఇబ్బందిగా మారుతున్నది. ఈ రోడ్ల మరమ్మతులకు ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి వ్యక్తి ప్రజలకు ఇచ్చిన హామీలు నేటికి అలాగే మిగిలిపోయాయి. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులను గుర్తు చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనుబంధ రోడ్లను నిర్మించి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం

- మడ్లపల్లి రాము, సామాజిక కార్యకర్త, ర్యాకల్‌దేవుపల్లి



గ్రామాల్లో అధ్వానంగా ఉన్న రహదారుల వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. ర్యాకల్‌దేవుపల్లి-నర్సాపూర్ రోడ్డు వెంట బురదమయమైంది. కనీసం కాలినకడన వెళ్లే పరిస్థితి లేదు. ఇరు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నట్లు.

రోడ్లను బాగు చేయాలి

- ఎడ్ల వెంకటేశ్వర్లు, ర్యాకల్‌దేవుపల్లి



ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఆయా గ్రామాలను కలిపే లింకు రోడ్లను బాగు చేయాలి. విపరీతమైన బురద, గుంతలతో ప్రయాణం నరకాన్ని తలపిస్తున్నది. రోడ్లను బాగు చేసి బస్సు సౌకర్యం కల్పించి గ్రామీణుల కలలను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఏసీపీకి సన్మానం


ఏసీపీకి మెమోంటో అందజేస్తున్న నాయకులు

సుల్తానాబాద్ : కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉప్పు తిరుపతిని ఆయన బాల్యమిత్రులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని మంచరామి గ్రామానికి చెందిన తిరుపతి ఏసీపీగా కరీంనగర్‌లో పని చేస్తున్నారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అత్యున్నత సేవాపురస్కారాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్‌కు చెందిన అతని బాల్యమిత్రులు ఆదివారం ఏసీపీ తిరుపతిని సన్మానించారు. పురం ప్రేంచందర్‌రావు, రాంమూర్తి, లక్ష్మారెడ్డి, సుధాకర్, నర్సయ్య, లక్ష్మణ్, రామస్వామి, విజయ్‌కుమార్, దామోదర్‌రావు, గంగధర్‌రావు, రమేష్, రెహన్, జగదీశ్వర్, సమ్మయ్య, తిరుపతిరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం ఎస్సైకి ..

ధర్మారం : ఇటీవల సీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ధర్మారం ఎస్సై బాబురావును ఆదివారం మండల కేంద్రంలో పూస్కూరు ఆనందమ్మ ట్రస్టు, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ఎస్సై బాబురావు చేసిన సేవలను వక్తలు అభినందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నార నర్సమ్మ, మాజీ సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు దేవి నళినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

సుల్తానాబాద్:మండలంలోని భూపతిపూర్ కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పలు తరగతులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు. ఈ పాఠశాలలో 6వ తరగతిలో 5 సీట్లు, 7వ తరగతిలో 18, 10వ తరగతిలో 9 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఈ సీట్లలో ప్రవేశాల కోసం నిరుపేద, అనాథ, విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఈ నెల 24లోగా 996371638 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఈజీఎస్ గ్రామసభ బహిష్కరణ

కాల్వశ్రీరాంపూర్ : పని చేసిన వేతనాలు ఇంత వరకు రాలేదంటూ మండల కేంద్రానికి చెందిన ఈజీఎస్ కూలీలు గ్రామసభ బహిష్కరించి అనంతరం రోడ్డెక్కారు. ఆదివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ బృందం ఉపాధిహామీ కూలీలతో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు వచ్చిన ఈజీఎస్ కూలీలు తమ గోడును సోషల్ ఆడిట్ బృందానికి చెప్పుకున్నారు. గత సంవత్సర కాలంగా ఈజీఎస్‌లో పనిచేసిన కూలిలు ఇంతవరకు ఇవ్వలేదని ,ఈజీఎస్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నా స్పందన లేదని తెలిపారు. ఈజీఎస్ కూలి చెల్లించని సోషల్ ఆడిట్ సభను బహిష్కరిస్తున్నామని సభనుంచి బయటకు వెళ్లిన కూలీలు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట రహదారిపై బైఠాయించారు. కూలీ సమస్య తేలే వరకు ఇక్కడ నుంచి లేచేది లేదని కూలీలు రోడ్డుపై నినాదాలు చేస్తూ భీష్మించుకొని కూర్చుకున్నారు. దీంతో వాహనాలు నిలిచిపోయి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పాండవుల గుట్ట సమీపంలో నాటిన మొక్కలకు నీళ్లు పోశామని, మొక్కలకు కావలిగా ఉన్నామని, నెలల కొద్ది పని చేసినా కూలి చెల్లించడం లేదని ఈజీఎస్ కూలీలు వాపోయారు. ఏపీఓ వచ్చి మాకు సమాధానం చెప్పాలని రహదారిపై నినాదాలు చేశారు. ఈజీఎస్ గ్రామభకు ఫీల్డ్ అసిస్టెంట్ తప్ప సంబంధిత ఈజీఎస్ సిబ్బంది రాకపోవడంతో కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపు రాస్తారోకో చేసి విరమించారు. 200 మంది కూలీలు రాస్తారోకో చేయగా ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్, వార్డు సభ్యుడు ఎండి ఇబ్రహీం మద్దతు తెలిపారు.

పురస్కారాన్ని ఫాంహౌజ్ కూలీలకు ఇవ్వాలి

ఓదెల : భారతదేశానికి వెన్నెముకగా ఉన్న పవిత్రమైన వ్యవసాయ పురస్కారానికి సీఎం కేసీఆర్ అర్హుడు కాదని సీపీఐ నాయకుడు తాళ్లపల్లి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో ఎలాంటి పురోగతి సాధించి పెట్టిండని కేసీఆర్‌కు పురస్కార్ అవార్డు గ్రహీతను చేస్తున్నారని తెలిపారు. తన ఫాం హౌజ్‌లో పంటలు పండించిన కూలీలకు ఈ పురస్కారం అందజేస్తే న్యాయంగా ఉంటుందన్నారు. అడగకముందే అన్నింటిని ప్రసాదిస్తున్న ముఖ్యమంత్రి రైతులు పండించిన ధాన్యానికి కనీస గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. ఎరువులు, యంత్రాలకు అధిక ధరలు పెరిగాయని, క్వింటాల్ ధాన్యానికి రూ.2500లు పెంచడానికి కేంద్ర ప్రభుత్వాన్ని అడగడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. స్వామినాథన్ కమిషన్ చెప్పిన ప్రకారంగా రైతుల పెట్టుబడికి రెండింతలు చెల్లించాలని కోరారు.

పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

ఓదెల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రంలో ఆదివారం మండల కేంద్రానికి చెందిన దూడపాక అనిత అనే మహిళ సాధారణ ప్రసవం పొందింది. ఆ మహిళ ఆడపిల్లకు జన్మనిచ్చింది. సురక్షితమైన ప్రసవాన్ని నిర్వహించిన వైద్యసిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వైద్యులు కేసీఆర్ కిట్టు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు మహేందర్, దీప్తి, జ్యోతి, రవీంద్రకుమార్, ఆంజనేయులు, సాగర్, రాజేశ్వరి, క్రిష్ణవేణి, స్రవంతి పాల్గొన్నారు.

సినిమా గైడ్

సంగీత -నేనే రాజు...నేనే మంత్రి
శ్రీనివాస- జయజానకినాయక

సాక్షర భారత్ పరీక్షలకు స్పందన


జూలపల్లిలో పరీక్షలు రాస్తున్న వయోజనులు

ఓదెల : మండలంలోని 17 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆదివారం నిర్వహించిన సాక్షర భారత్ పరీక్షలకు స్పందన లభించింది. మండలంలోని ప్రతి సెంటర్‌లో తగ్గకుండా అభ్యాసకులు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా 160 మంది అభ్యాసకులు హాజరు కాగా ఇందులో 24 మంది పురుషులు, 136 మంది మహిళా వయోజనులు పరీక్షలు రాశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో సూపర్‌వైజర్ నాగరాజు పరీక్షలను పర్యవేక్షించి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంసీఓ నరేష్, వీసీఓలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్ : మండలంలోని 23 గ్రామపంచాయతీల పరిధిల్లో ఆదివారం సాక్షరభారత్ పరీక్షలు నిర్వహించారు. 240 మంది అభ్యాసకులు పరీక్షలు రాశారు. ఉమ్మడి జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ జయశంకర్ మండలంలోని పలు సాక్షరభారత్ కేంద్రాలను, పరీక్షలను పరిశీలించారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్‌పర్సన్ శ్రీదేవి, కనుకుల గ్రామసర్పంచ్ రౌతు బాపన్న, సాక్షర భారత్ సూపర్‌వైజర్ నాగరాజు, మండల ఇన్‌చార్జి కో ఆర్డినేటర్ ఆకుల కరుణాకర్, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించినట్లు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ దూపం శశికళ తెలిపారు. 240 మంది అభ్యాసకులకుగాను 239 మంది పరీక్షల్లో పాల్గొన్నట్లు శశికళ పేర్కొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఎన్ఐఓఎస్ ద్వారా వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. మండలంలో అర్హులైన వారు 80 మంది వయోజనులు ఉండగా 79 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంసీఓ మారం వెంకటరమణ తెలిపారు. ఆయా గ్రామాల్లో గ్రామ వీసీవోలు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

సుల్తానాబాద్ : మంచిర్యాలలో స్థిరపడ్డ మండల కేంద్రానికి చెందిన నూతి లక్ష్మి ఆదివారం తన కుమారుడు నూతి రవి స్వామి దంపతుల చేతుల మీదుగా గ్రామంలో 45 పేద చేనేత కార్మిక దంపతులకు చీరలు, దోవతులు, పంచెలు ఇచ్చారు. వీరందరికీ అన్నదానం కూడా చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని దానధర్మాలకు, పేదలను ఆదుకునేందుకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, వల్స నీలయ్య, పట్టణ అధ్యక్షుడు ఆడెపు అంబదాసు, రాజ్‌కుమార్, పెగడ చందు, సామల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు వస్త్రదానం, అన్నదానం చేసిన నూతి లక్ష్మి, రవి దంపతులను చిలువేరు తిరుపతి, సుభద్ర, రాజేందర్ తదితరులు ఘనంగా సన్మానించారు.


వస్త్రాలు పంపిణీ చేస్తున్న పద్మశాలి సంఘం నేతలు

అభివృద్ధికి బాటలు..

● 1.33 కోట్లతో ఆయుష్ భవన నిర్మాణం
● 'ఆంధ్రజ్యోతి'తో ఎంపీ బి వినోద్ కుమార్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బాటలు వేస్తున్నామని, విద్యా, వైద్య, పరిశ్రమల రంగాల ద్వారా జిల్లా ప్రగతిని సాకారం చేస్తామని ఇందుకోసం ప్రణాళికను రూపొందించడమే కాకుండా దాని అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమ సాధన కోసం ఎలా పనిచేశామో నేడు అభివృద్ధి కోసం అలాగే కృషి చేస్తున్నామని చెప్పారు. కరీంనగర్ జిల్లాను సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా నడిపిస్తామని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఆయుష్ కేంద్రాన్ని రాంనగర్‌లో ఉన్న పాత దూరదర్శన్ ఆవరణలోకి తరలించనున్నామని చెప్పారు. ఇక్కడ ఆయుష్ భవన నిర్మాణం కోసం 1.33 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించగా ప్రస్తుతం ఫైనాన్స్ శాఖ వద్ద ఫైలు ఉందని, త్వరలోనే ఈ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో డీఎన్‌బీ(పీజీ) కోర్సులు చేపట్టనున్నారని అన్నారు. 12 నుంచి 18 సీట్లు ఈ ఆసుపత్రికి కేటాయించేలా ప్రతిపాదనలు పంపించామని అన్నారు.

● ఐటీ పార్క్‌లో పరిశ్రమల కోసం త్వరలో అమెరికాకు

మానేరు రివర్ ఫ్రంట్ వద్ద ఐటీ టవర్ నిర్మాణం చేసి ఇంకుబేషన్ సెంటర్‌ను నెలకొల్పనున్నామని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని ఎంపీ అన్నారు. త్వరలోనే తాను, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కె తారకరామారావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అమెరికా వెళ్లి ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ఆహ్వానించనున్నామని అన్నారు.

● రుక్మాపూర్‌లో వ్యవసాయానుబంధ పరిశ్రమలు

రుక్మాపూర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో మొక్కజొన్న, వరి, పండ్ల ఆధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఇక్కడ పలు వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలున్నందున కేంద్రం నుంచి కూడా నిధుల మంజూరుకి ప్రయత్నం చేస్తున్నామని ఎంపీ వివరించారు. ఎల్‌ఎండీలోగల కేంద్రీయ విద్యాలయంలో ఈ సంవత్సరం నుంచే 11వ తరగతిలో విద్యాబోధన ప్రారంభించనున్నారని, పాఠశాలలోగల ఉపాధ్యాయుల ఖాళీలన్నింటిని త్వరలో భర్తీ చేస్తారని చెప్పారు.

● కరీంనగర్ డెయిరీ విస్తరణ

కరీంనగర్ డెయిరీని విస్తరిస్తూ నర్మాల వద్ద కొత్తగా దీని శాఖను ప్రారంభించనున్నామని అన్నారు. ఇందుకోసం 20 ఎకరాల స్థలాన్ని కూడా ఎంపిక చేస్తున్నామని, ఈ శాఖ ద్వారా కరీంనగర్ పాత జిల్లా పరిధిలోనే కాకుండా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కూడా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు.

● సిరిసిల్ల అపెరల్ పార్కులో బ్రాండెడ్ కంపెనీలు

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అపెరల్ పార్కుకు త్వరలో శంకుస్థాపన జరగనున్నదని వినోద్‌కుమార్ చెప్పారు. రెడీమేడ్ దుస్తుల తయారీని చేపట్టేందుకు బ్రాండెడ్ కంపెనీలను ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగానే తాను, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సెప్టెంబర్ మొదటి వారంలో ముంబాయి వెళ్తున్నామని, అక్కడ ఈ కంపెనీల వారితో సమావేశం ఏర్పాటు చేసి పెట్టుబడుల విషయమై చర్చించనున్నామన్నారు.


కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్

ఇక్కడ పాలసేకరణ చేయడంతోపాటు విక్రయాలను కూడా విస్తరించే అవకాశం కలుగుతుందని ఎంపీ అన్నారు.

● నర్మాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

నర్మాల ప్రాజెక్టు వద్దనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా త్వరలో ప్రారంభించేందుకు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని, మామిడి, జామ, సీతాఫలాలతో ఇక్కడ జ్యూస్ తయారీ ఇతర ఉత్పత్తుల తయారీ కోసం పరిశ్రమలను నెలకొల్పనున్నారని అన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు కేంద్రంగా ఉన్న కరీంనగర్ విద్యా, వైద్య, ఐటీ రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదని, ఎంపీగా తన నియోజకవర్గ పరిధిలో ఈ అభివృద్ధిని సాధించడంతోపాటు పాత కరీంనగర్ జిల్లా అంతటా అభివృద్ధి కార్యక్రమాలు విస్తరించేలా తాను తోడ్పాటునందిస్తానన్నారు. ఏ జిల్లాకు వెళ్లినా 15, 20 కిలో మీటర్ల దూరంలోనే మరో జిల్లా ప్రారంభమవుతుందని దీంతో జిల్లాలు వేరనే భావనే లేకుండా ప్రజలందరు ఎక్కడ అభివృద్ధి జరిగినా వాటి ఫలితాలను అనుభవించడానికి ఆయా కార్యక్రమాలను ఆహ్వానిస్తారని వివరించారు.

బాల భీముడు..


ప్రభుత్వాసుపత్రిలో జన్మించిన 4.5కిలో బాలభీముడు

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం ఓ ఛోటాభీమ్ జన్మించాడు. తుమ్మ మహేశ్వరి ప్రసవం కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా వైద్యులు సాధారణ ప్రసూతి నిర్వహించారు. ఆమె 4.5కిలోల బరువున్న బాబుకు జన్మనిచ్చింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బడ్డిగూడెంకు చెందిన మహేశ్వరి, సతీష్ దంపతులు చెన్నూర్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. గతంలో వీరికి ఇద్దరు ఆడ పిల్లలున్నారు.

మూడవ కాన్పు కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్, పద్మ, నర్సు సరోజ మహేశ్వరికి సాధారణ ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

'ప్రజాస్వామిక తెలంగాణ ప్రజల ఆకాంక్ష'


ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఖాసీం

పెద్దపల్లి కల్చరల్: ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతోపాటు ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నడుస్తున్న తెలంగాణ ఎడిటర్ ప్రొఫెసర్ కాశీం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్‌లో ఆదివారం మొదలైన తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర స్థాయి రెండు రోజుల శి క్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు తరగతుల్లో ప్రధాన వక్తగా హాజరై ప్రజాస్వామిక తెలంగాణ అనే అంశంపై మాట్లాడారు. భారత దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వీరంతా వ్య వసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభంతో వల సబతుకులు మొదలయి అసంఘటిత కార్మికులుగా మారారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తొలి దశలో జరిగిన విప్లవోద్యమాలన్ని భూస్వాములకు వ్యాపారస్థులకు మధ్య జరిగినవేనని చైనా, అమెరికా, ఇంగ్లాండ్, యూ రప్‌లలను జరిగిన పోరాటాలు కూడా అంతేనని కాలక్రమంలో కార్మికరంగ ఉద్యమాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. విప్లవాలకు కార్మికులు నాయకత్వం వహించినప్పుడు మనం కోరుకున్న ప్రజాస్వామిక తెలంగాణ సిద్ధిస్తుందన్నారు. 1969లోని తెలంగాణ ఉద్యమం 1972లో జై ఆంధ్ర ఉద్యమం, తెలంగాణ ప్రజాచైతన్యయాత్ర, నేటి తెలంగాణ ఏర్పాటుకు కారణం అన్నారు. తెలంగాణ జనసభ ఈ విషయంలో గొప్ప కృషి చేసి ఆకుల భూమయ్య లాంటి ఉద్యమకారున్ని, బెల్లి లలిత లాంటి ప్రజా గాయకుల్ని కోల్పోయిందన్నారు.

● మతోన్మాదులను ఎండకట్టాల్సిన అవసరం ఉంది కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే

కార్మికులు పెట్టుబడిదారి వర్గాలపై పాలకులపై ఐక్యపోరాటాలు చేసినప్పుడే మతోన్మాద రాజకీయాలను ఎండగట్టవచ్చని కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే అన్నారు. టాక్స్ రెండు రోజుల శిక్షణ తరగతుల్లో ప్రారంభోపన్యాసం చేస్తూ పలు అంశాపై సుదీర్ఘ ప్రసంగాన్ని అందించారు. భారత దేశంలో కార్మికవర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట టీఏకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బంటు శ్రీను ఎర్రజెండాను ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సగౌడ్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ తరగతుల్లో నాయకులు సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ లేక్‌లో పడి బాలుడి మృతి

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో కార్గిల్ లేక్‌లో పడి కుర్ర సందీప్(8) అనే బాలుడు ఆదివారం మృతి చెందాడు. కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ లలిత దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న శ్రీనివాస్ సోదరి కుమారుడి వివాహం కోసం ఈ నెల 16న శ్రీనివాస్ తన భార్య పిల్లలతో కలిసి సిరిసిల్లకు వచ్చాడు. అందరూ పెళ్లి వేడుకల్లో నిమగ్నమై ఉండగా శనివారం ఉదయం సందీప్ ఆడుకుంటూ వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు సందీప్ కనిపించకపోవడంతో కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. తెలిసిన చోటల్లా గాలించినా సందీప్ ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో ఇంటి వెనకనే ఉన్న కార్గిల్ లేక్‌లో ఆదివారం సాయంత్రం సందీప్ మృతదేహం పైకి తేలడంతో


సందీప్ మృతదేహం

చూసిన ప్రజలు పోలీసులతో పాటు వెతుకుతున్న వారికి సమాచారం అందించారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పించన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దళితుల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న వడ్డెపల్లి తిరుపతి

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: కన్నాల గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్‌కు చెందిన దళితులు గొట్టె చంద్రయ్య, గొట్టె కనుకయ్య, గొట్టె చంద్రయ్య, గొట్టె ఓదెలు, గొట్టె రాయమల్లు, గొట్టె నర్సయ్య, గొట్టె లింగయ్య భూములను కొంతమంది ఆక్రమంగా ఆక్రమించుకుని వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనిపై మంథని ఎమ్మెల్యే స్పందించి వారికి న్యాయం చేయాలని తెలంగాణ అంబేద్కర్ కో కన్వీనర్ వడ్డెపల్లి తిరుపతి అన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 387 సర్కారు భూమిలో వారికి ప్రభుత్వం ఏనాడో పట్టాలు ఇచ్చిందని, కానీ బొజ్జ శ్రీనివాస్, బోజ్జ లక్ష్మి, బొజ్జ సాగర్, నెరడ్ల లక్ష్మిలు వారి పంటలను పీకేసి వారికి నష్టం కలిగించారన్నారు. నెరడ్ల లక్ష్మి స్వగ్రామం ఆదివారంపేట కాగా ఇక్కడేలా ఆమెకు ప్రభుత్వం భూమి ఇచ్చిందని బూకాయించి వారి పంటను నష్టం చేసిందన్నారు. దళిత రైతులకు 7వ విడతలో పాసుబుక్కులు పంపిణీ చేసిందని, మరి వీరికి ఎన్నో విడుతలో పాసుబుక్ ఇచ్చిందో వారిపై విచారణ చేపట్టి దళితులకు న్యాయం చేయాలన్నారు. నర్సయ్య, మాటూరి రాజయ్య, గొట్టె కనుకయ్య, కన్నం వీరయ్య, శంకర్, నారాయణ, శ్రవణ్ తదితర దళిత రైతులు పాల్గొన్నారు.

రహదారిపై నాట్లు వేసి నిరసన



దేవునిపల్లి రోడ్డుపై నాట్లు వేస్తున్న గ్రామస్థులు

పెద్దపల్లి టౌన్: మండలంలోని అందుగులపల్లి అనుబంధ గ్రామం దేవునిపల్లిలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టిరోడ్డు బురదమయంగా మారింది. అదికారులకు, ప్రజాప్రతినిధులకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా స్పందన లేదని ఆదివారం బురదమయమైన రోడ్డుపై గ్రామస్థులు నాట్లు వేసిన నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి సీసీ రోడ్డు వేయాలని కోరారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

పెద్దపల్లి టౌన్ : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక జెండా చౌరస్తావద్ద గల ఆయన విగ్రహానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు మంథని నర్సింగ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు అందించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషనవేని సురేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నల్గొండ కుమార్, గంగుల సంతోష్, గుమ్మడి ప్రసాద్, కడార్ల శ్రీనివాస్, టొంకు జయదేవ్, కుంభం సంతోష్, తాజ్, సర్వర్, బండి సతీష్, పూరెళ్ల శ్రీనివాస్, లక్ష్మణ్, పురుషోత్తం, నాగరాజు, సోహెయిల్, సన్నీ, భాషా, గరిగె శంకర్, ప్రవీణ్, మోహన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్యాన్ని సుసంపన్నం చేయాలి

పెద్దపల్లి కల్చరల్: కవులు, రచయితలు తెలంగాణ సాహిత్యాన్ని సుసంపన్నం చేయాలని జాగృతి కవితాంజలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి నంది శ్రీనివాస్ అన్నారు. ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 24న డిసెంట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లాకు చెందిన కవులతో కవి సమ్మేళనం నిర్వహించబడుతుందన్నారు. ప్రధానాంశంగా తెంలగాణ బాల్యం జీవన విధానం, ఉప అంశాలుగా వృత్తులు, కళలు, ప్రకృతి, ఊరు ఉంటాయన్నారు. పాల్గొనే కవులు 9505603668 నంబర్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్య క్షుడు సంగ్రామ్‌సింగ్ జాడి శ్రీనివాస్, రాజేందర్, రాజేశ్, వేదశ్రీ, విశ్వవాని, వకులరాణి, శ్రీవల్లి, సాయికృష్ణ, ప్రతాప్, రమేష్ పాల్గొన్నారు.

పెద్దపల్లికి మున్సిపాలిటీ హోదా..

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ఎట్టకేలకూ పెద్దపల్లి నగర పంచాయతీకి మున్సిపాలిటీ గ్రేడ్-3 హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పట్టణ ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతున్నది. 55 సంవత్సరాల క్రితమే పదేళ్ల పాటు మున్సిపాలిటీగా కొనసాగిన పెద్దపల్లికి మున్సిపల్ హోదా దక్కడం కొత్తేమి కాకపోయినా, ఇప్పుడు మున్సిపాలిటీ కావడం పట్టణ రూపు రేఖలు మారనున్నాయనే ఆశాభావం వ్యక్తం అవుతున్నది. గత ఏడాది ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా పెద్దపల్లిని జిల్లాగా ఏర్పాటు చేసిన సమయంలోనే నగర పంచాయతీగా పెద్దపల్లికి మున్సిపల్ హోదా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు పది మాసాల అనంతరం మున్సిపల్ హోదా కల్పించారు. ప్రస్తుతం పట్టణంలో 48 వేల వరకు జనాభా ఉండడంతో గ్రేడ్-3గా మున్సిపాలిటీ హోదా కల్పించారు. పెద్దపల్లిలో బంధంపల్లి, రంగంపల్లి, చందపల్లి పంచాయతీలతో పాటు పెద్ద కల్వల పంచాయతీలను కూడా కలిపితే మున్సిపాలిటీ హోదా గ్రేడ్-1కు పెరిగే అవకాశాలున్నాయి.

● పడి లేచిన పెద్దపల్లి..

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పది వేల జనాభా కలిగిన గ్రామాలు, పట్టణాలన్నింటినీ మున్సిపాలిటీలుగా కొనైసాగించారు. అందులో భాగంగా పెద్దపల్లి బందంపల్లి, చందపల్లి, రంగంపల్లి గ్రామాలతో కలుపుకుని 1952 నుంచి 1962 వరకు పది సంవత్సరాల పాటు మున్సిపాలిటీగా కొనసాగింది. ఈ సమయంలో చైర్మన్‌గా అమర్ చంద్ కొనసాగారు. దేశ వ్యాప్తంగా స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గాను 1962లో పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుక వచ్చారు. చట్టంలో పలు మార్పులు చేర్పులు చేశారు. అందులో భాగంగా పెద్దపల్లి మున్సిపాలిటీలో ఉన్న మూడు గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు పెద్దపల్లిని మేజర్ గ్రామపంచాయతీగా ప్రకటించారు. ప్రతి ఏటా జనాభా పెరుగుతూ వస్తుండడంతో 2013లో పంచాయతీ పాలకవర్గం కాల పరిమితి ముగిసిన అనంతరం పెద్దపల్లిని నగర పంచాయతీగా ప్రకటించారు. ఏడాది కాలం పాటు ప్రత్యేక అధికారి పాలన అనంతరం 2014 ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించగా చైర్మన్‌గా ఎలువాక రాజయ్య ఎన్నికయ్యారు. ప్రస్తుతానికి నగర పంచాయతీగానే కొనసాగుతున్నప్పటికీ జిల్లా కేంద్రాలను కనీసం మున్సిపాలిటీలుగా అయినా గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెద్దపల్లితో పాటు భూపాలపల్లికి మున్సిపాలిటీ గ్రేడ్-3గా ప్రకటించారు. ప్రస్తుతానికి ఉన్న జనాభాను అనుసరించే గ్రేడ్-3గా ప్రకటించారు. పట్టణానికి పక్కన గల రంగంపల్లి, చందపల్లి, బంధంపల్లి, పెద్ద కల్వల గ్రామాలను పెద్దపల్లిలో విలీనం చేసినట్లయితే మున్సిపల్ హోదా మరింత పెరగనున్నది. జిల్లా కలెక్టరేట్ భవన సముదాయాన్ని పెద్ద కల్వలలో గల ఎస్సారెస్పీ క్యాంపు ఆవరణలో నిర్మించనుండడంతో అక్కడి వరకు పట్టణం విస్తరించనున్నది. ఈ నేపథ్యంలో పెద్ద కల్వలను కూడా విలీనం చేయాలని భావిస్తున్నారు. పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం వచ్చే ఏడాది జులై నెలాఖరుతో ముగియనున్నది. ఈ లోపు ఆ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు తీర్మానాలు చేసినట్లయితే పట్టణం మరింత విస్తరించి అభివృద్ధి చెందనున్నది.

● జిల్లా కేంద్రం కావడంతో తిరిగిన దశ..

పెద్దపల్లిని జిల్లా చేయడంతో పట్టణ దశ తిరిగింది. నగర పంచాయతీగా ఉన్న పెద్దపల్లి మున్సిపల్ స్థాయికి ఎదిగింది. దీంతో పట్టణ రూపు రేఖలు మారనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో పట్టణంలో జరిగిన బహిరంగసభకు హాజరైన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అందులో భాగంగా 25 కోట్లు విడుదలయ్యాయని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రకటించారు. అలాగే పెద్దపల్లి చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం, రాజీవ్ రహదారి విస్తరణ పనులు, విద్యుత్తు దీపాల అలంకరణ కూనారం, రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ, ధర్మారం-పెద్దపల్లి రోడ్డు విస్తరణ పనులు జరగనున్నాయి. పట్టణంలో గల ప్రధాన కూడళ్ల రూపు రేఖలు మారడం, పట్టణంలో మురికి కాలువల నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పాత నల్లాల లైన్లు తొలగించి, 34 కోట్లతో ప్రతి ఇంటికి తాగునీటిని అందించేందుకు పనులు మిషన్ భగీరథ ద్వారా పనులు జరగనున్నాయి. మున్సిపాలిటీ హోదా పెంపుతో కార్యాలయంలో ఉద్యోగుల సంఖ్య పెరగనున్నది. పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన పారిశుధ్య నిర్వహణ క్రమం తప్పకుండా జరిగే అవకాశాలున్నాయి. మొత్తం మీద పెద్దపల్లికి మున్సిపాలిటీ హోదా రావడం పట్టణ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

మున్సిపల్ హోదాతో అభివృద్ధికి బాటలు..

- దాసరి మనోహర్ రెడ్డి, ఎమ్మెల్యే



పెద్దపల్లికి మున్సిపల్ హోదా దక్కడంతో అభివృద్ధికి బాటలు పడ్డట్లయ్యింది. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు విన్నవించిన మేరకు హోదా కల్పించారు. అలాగే పట్టణ అభివృద్ధికి ప్రకటించిన 50 కోట్ల నిధుల్లో 25 కోట్లు మంజూరు చేయడం అభినందనీయం. నగర పంచాయతీగా ఉండడం వల్ల నిధులు తక్కువ రావడంతో పెద్దగా అభివృద్ధి చెందలేదు. దశలవారీగా గ్రేడ్-3 నుంచి గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఎదగనున్నది. పట్టణంలో తాగునీటి వసతికి 34 కోట్లతో త్వరలో పైపులైన్ నిర్మాణం చేపట్టనున్నాం. రోడ్ల విస్తరణ, విద్యుత్తు టవర్ల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. ఈ పనులన్నీ త్వరలో ఆరంభమై 8 మాసాల్లో పూర్తి కానున్నాయి. ఈ సందర్భంగా మంత్రులు కేటీఆర్, ఈటెల, తుమ్మలకు కృతజ్ఞతలు.

మున్సిపల్ హోదా దక్కడం శుభపరిణామం

- ఎలువాక రాజయ్య, నగర పంచాయతీ చైర్మన్



పెద్దపల్లి నగర పంచాయతీకి మున్సిపాలిటీ గ్రేడ్-3గా అప్‌గ్రేడ్ చేయడం శుభపరిణామం. దీంతో పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి విరివిగా నిధులు మంజూరు కానున్నాయి. పట్టణ అభివృద్ధి వేగంగా జరగనున్నది. గతంలో దీనికి మున్సిపల్ హోదా ఉన్నప్పటికీ అదే పదేళ్ల మాత్రమే కొనసాగింది. జిల్లా కేంద్రం కావడంతో దినం దినం జనాభా పెరుగుతున్న దృష్ట్యా ప్రజల అవసరాలకు తగ్గట్లుగా అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. పట్టణ అభివృద్ధికి మంత్రి కేటీఆర్ ఇప్పటికే 50 కోట్లు ఇస్తామని ప్రకటించగా, ప్రస్తుతం 25 కోట్లు విడుదల చేస్తుండడం అభినందనీయం. మున్సిపల్ హోదా రావడానికి కృషి చేసిన మంత్రులు కేటీఆర్, ఈటెల రాజేందర్, ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, ఎమ్మెల్యే దాసరి మనోహకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు.

హామీని నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: పెద్దపల్లి నగర పంచాయతీకి మున్సిపాలిటీ గ్రేడ్-3గా హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, పట్టణ అభివృద్ధికి 78.2 కోట్లు, సుల్తానాబాద్‌లో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌కు 5.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరు ఊహించకుండానే పెద్దపల్లి కేంద్రంగా సీఎం కేసీఆర్ జిల్లాగా ఏర్పాటు చేశారన్నారు. అదే సమయంలో నగర పంచాయతీగా ఉన్న పెద్దపల్లిని మున్సిపాలిటీగా మారుస్తామని ఆనాడే సీఎం కేసీఆర్, జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు ఆ హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. అలాగే పట్టణ అభివృద్ధికి నగర పంచాయతీకి 50 కోట్ల నిధులను రెండు విడతల్లో ఇస్తామని కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం మొదటి విడతగా 25 కోట్ల రూపాయలు విడుదల చేశారని తెలిపారు. ఈ నిధులతో పట్టణంలో వివిధ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించారని, వాటి కోసం వెచ్చించనున్నారని తెలిపారు. రాజీవ్ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పెద్ద కల్వల క్యాంపు నుంచి పట్టణం వరకు పనులు నిలిచి పోయాయన్నారు. ఈ రహదారిని వెడల్పు చేసి ప్రస్తుతం ఉన్న పాత విద్యుత్తు స్తంభాలను తొలగించి, పెద్ద టవర్లను వేసేందుకు రోడ్లు, భవనాల శాఖ నుంచి 5 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ధర్మారం రోడ్డు నుంచి పెద్దపల్లి రాజీవ్ రహదారి వరకు పెద్దమ్మనగర్, శాంతినగర్ మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి, రాజీవ్ రహదారి నుంచి కూనారంకు వెళ్లే రహదారి రైల్వే ట్రాక్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి 13.6 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.



మాట్లాడుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పెద్దపల్లి పట్టణంలో పాత నల్లాల పైపులైన్‌ను తొలగించడంతో పాటు, అన్ని కాలనీలకు తాగు నీటి పైపులైన్ల నిర్మాణానికి మిషన్ భగీరథ కింద 34 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ పనులతో పట్టణంలోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన స్వచ్ఛమైన గోదావరి జలాలు అందనున్నాయన్నారు.

అలాగే సుల్తానాబాద్ పట్టణంలో రాజీవ్ రహదారిపై గల డివైడర్ ఎత్తు పెంచడంతో పాటు సెంట్రల్ లైటింగ్ కోసం 5.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పెద్దపల్లి పట్టణం, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, ఈటెల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులకు మనోహర్ రెడ్డి కృత జ్ఞతలు తెలిపారు. నియోజవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులను ప్రభుత్వం నుంచి తీసుక వచ్చేందుకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయులు గజవెల్లి పురుషోత్తం, ఉప్పు రాజ్ కుమార్, బండారి రామ్మూర్తి, పయ్యావుల కొమురయ్య, మామిడి కొమురయ్య, మార్కు లక్ష్మణ్, ఉప్పు శంకర్, రామగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అమలు పరచండి

పెద్దపల్లి టౌన్: రాజ్యాంగంలో రూపొందించిన ఏ ఒక్కటి 70 ఏళ్ల నుంచి అమలుకు నోచుకోలేదని, ఇప్పటికైనా అమలు పరచాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న అన్నారు. ఐబీ ఆవరణలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న కౌలు రైతులకు, కూలీలకు 5 లక్షల ప్యాకేజీని అమలు పరుచాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, ఉపాధ్యక్షుడు ఎంవికె దాస్‌రెడ్డి, సంగెం సదానందం, గూళ్ల రాజు, మంచికట్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	105.00	108.00
విత్‌స్కిన్	146.00	146.00
స్కిన్‌లెస్	170.00	176.00
బోన్‌లెస్	350.00	360.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికి, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు దిద్దండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!


టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

వరప్రదాయినికి... అంకురార్పణ

ఉత్తర తెలంగాణలోని కరువు పరిస్థితులు, సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని 1963 జూలై 26న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి పునాది రాయి వేశారు. 1970లో ప్రాజెక్ట్ పూర్తయింది. 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సాగునీరు అందింది. అనేక ఒడిదుడుకుల మధ్య ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తన ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. రెండు పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ ఒక్కోమారు ఒక్క పంటకు కూడా నీరందించలేని దుస్థితికి చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పునర్జీవనం'తో ప్రాజెక్టు పూర్వ వైభవం సంతరించుకోనుంది.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల



- పునాది రాయి వేసిన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ
- 18 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం
- ఏడేళ్లకు పూర్తయిన ప్రాజెక్ట్ నిర్మాణం
- 1978లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌గా నామకరణం చేసిన సీఎం చెన్నారెడ్డి



ప్రాజెక్ట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ (ఫైల్)

54 ఏళ్ల క్రితం పునాది..

ఉత్తర తెలంగాణ రైతులకు వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు పునాది పడి 54 ఏళ్లు అవుతోంది. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అన్న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాటలను నిజం చేస్తూ ఎంతో మంది కుటుంబాల్లో వెలుగులు నింపింది. నిజాం సర్కార్ చివరి దశలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు తయారు చేసినప్పటికీ అడుగు ముందుకు పడలేదు. 1951లో అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం అనుమతి కోరినప్పటికీ ఫలించలేదు. కరువు కోరల్లో ఉన్న ఉత్తర తెలంగాణకు సాగునీటి వనరులు మెరుగుపరచాలన్న రాష్ట్ర ప్రభుత్వ విన్నపంతో కేంద్రం సర్వే చేపట్టింది. పోచంపాడ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 1963, జూలై 26న అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహారాష్ట్ర మీదుగా వచ్చే గోదావరి నదిపై బాల్కొండ మండలం పోచంపాడ్ సమీపంలో ఆనకట్ట నిర్మించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలోని 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, చేపల పెంపకానికి ఉపయోగపడే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి డిజైన్ చేశారు. ఏడు సంవత్సరాలకు 1970 జూన్‌లో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయింది.

112 టీఎంసీలకు ప్రాజెక్ట్ డిజైన్

ప్రాజెక్ట్‌ను 112 టీఎంసీల సామర్థ్యం(1091 అడుగుల నీటిమట్టం)తో 175 చదరపు మైళ్ల విస్తీర్ణంతో నిర్మించారు. గోదావరి జన్మించిన నాసిక్ త్రయంబకేశ్వర్ నుంచి 365 మైళ్ల దూరంలో సముద్ర మట్టానికి 980 అడుగుల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. వరద తాకిడిని తట్టుకునే విధంగా పెద్ద బండరాతి ప్రాంతంలో నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో రూ.40.10 కోట్ల అంచనాతో పనులు ప్రారంభం కాగా, ప్రాజెక్ట్ పూర్తయ్యేనాటికి రూ.1600 కోట్లు ఖర్చు అయింది. 1970జూన్ చివరి వారంలో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయింది. 1978, నవంబర్ 5న అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చి శ్రీ కోదండ రామాలయం పక్కనే ఉండటంతో ప్రాజెక్ట్‌కు శ్రీరాంసాగర్‌గా నామకరణం చేశారు. దక్షిణం వైపు కాలువ ద్వారా కరీంనగర్, వరంగల్‌కు నీటి విడుదల జరుగుతుండటంతో కాకతీయ కాలువ అని పేరు పెట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో సరస్వతి ఆలయం ఉండటంతో ఆ జిల్లాకు నీరందించే కాలువకు సరస్వతి కాలువ అని నామకరణం చేశారు. నిజామాబాద్ జిల్లాలో పంటలు అధికంగా పండుతుండటంతో ఆ కాలువకు నీరందించే కాలువకు లక్ష్మి కాలువ అని నామకరణం చేశారు.


సాగుతున్న ప్రాజెక్టు పనులు (ఫైల్)

1970 నుంచి నీటి విడుదల

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మొదటిసారిగా 1970లో నీరు విడుదల చేశారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు కాకతీయ కాలువ నిర్మాణం చేపట్టారు. మొదట డి-29 వరకు కాకతీయ కాలువ నిర్మాణం పూర్తయింది. దీంతో జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, మల్లాపూర్ వరకు సాగునీరు అందింది. ఆ తర్వాత 1972లో జగిత్యాల, ధర్మపురి, వెల్గటూర్ తదితర ప్రాంతాలకు నీరందగా, 1974లో గొల్లపల్లి, ధర్మారం ప్రాంతాలకు సాగు నీటిని సరఫరా చేశారు. డి-5 నుంచి డి-83 ఎ వరకు పూర్తి కావడంతో జగిత్యాల జిల్లాలో లక్షా 18 వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించి విడతలవారిగా నీటిని విడుదల చేశారు. డి-83 కాలువ కూడా 1977లో పూర్తి కాగా పెద్దపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే సుల్తానాబాద్‌కు నీటిని విడుదల చేశారు. డి-88, డి-89, డి-91, డి-92, డి-93 కాలువలు కూడా పూర్తి కావడంతో పెద్దపల్లి, మంథని ప్రాంతాలకు సాగునీటిని అందించారు. 1981లో దిగువ మానేరు కింద హుజురాబాద్ ప్రాంతానికి డీడబ్ల్యూఎం కాలువ ద్వారా నీరు అందగా, 1986లో వరంగల్ జిల్లాకు నీరందించారు.

రూపాయి కూలీకి పొద్దంతా పని చేశాం

● తాటికొండ నర్సయ్య, జగిత్యాల



నేను 2వ తరగతి చదువుతున్నప్పుడే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. మా నాన్న చిన్నయ్య బంగారం పని చేస్తుండేవాడు. మేము ఐదుగురం అన్నదమ్ములం. ఇద్దరు అక్కాచెల్లెళ్లం. అమ్మ, నాన్నతో కలిపితే 9 మందిమి. పూట గడవడమే కష్టంగా ఉండేది. అమ్మ కాలువ నిర్మాణ పనులకు వెళ్తుండేది. నాకు 15 ఏళ్ల వయస్సు అప్పుడు. నేను కూడా కాలువ పనులకు వెళ్లేవాడిని. పొద్దున 8 గంటలకు పోతే సాయంత్రం 5 గంటల వరకు పని చేసేటోళ్లం. రోజుకు రూపాయి చొప్పున కూలీ ఇచ్చేవాళ్లు. అప్పుడు ఇంత సౌకర్యం లేదు. కంక బొంగులతో పరాంచె కడితే కూలీపని చేసేటోళ్లం. సిమెంట్ ఎత్తుకుని పైదాకా ఎక్కేవాళ్లం. అప్పుడు తిండి కూడా సక్రమంగా దొరికేది కాదు. మక్క గట్కా తినేటోళ్లం. ఐదేళ్లకు పైగానే అందులో పని చేసినా. పైసలు సక్రమంగా వచ్చేటివి కాదు. మేము పని చేసినప్పుడు 30 పైసలకు సబ్బు దొరికేది. రూ.50 పెడితే తులం బంగారం వచ్చేది. నాకు ఇప్పటికీ గుర్తు మా అన్న పెళ్లి కోసం నిర్మల్‌కు పోయి బంగారం తెచ్చినం. అప్పుడు భూములకు నీళ్లెక్కడివి. అన్నీ బీళ్లుగానే ఉండేవి.


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు (ఫైల్)

మట్టి గణపతి...మహాగణపతి...

● పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి హాని


మట్టి విగ్రహాలను విద్యార్థులతో కలిసి తయారు చేస్తున్న అనురాధ

హుజూరాబాద్ టౌన్: మట్టి గణపతి మహాగణపతి.. మట్టితో చేసిన విగ్రహాలే పర్యావరణానికి మేలు చేస్తాయి. ఈ నెల 25న రాబోయే వినాయక చవితి కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలంటూ ఇప్పటికే పలు ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగుల విగ్రహాలను నీటి కాలువలు, చెరువుల్లో వందల, వేల సంఖ్యల్లో నిమజ్జనం చేస్తున్నారు. ఈ విగ్రహాల తయారీలో వాడే మాలిబ్డినం, కర్బనం, సల్ఫర్, జిప్సం, పాస్పరస్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి రసాయనాలు నీటిలో చేరడంతో నీటిలో ఆమ్లత్వం, భార లోహాల సాంద్రత పెరిగి జలచరాల ప్రాణాలు హరిస్తున్నాయి. భూగర్భ జలాల రీచార్జీని అడ్డుకుంటున్నాయి. నీటి కాలుష్యం భూగర్భ జలాలను కూడా కలుషితం చేస్తున్నాయి.

పీవోపీ వినాయకులతో కలిగే అనర్థాలు:

- పర్యావరణానికి హాని చేస్తాయి.
- నీటిలో కరగవు
- రసాయన రంగులు మాత్రం కరిగి నీటిని కలుషితం చేస్తున్నాయి.
- భూమిలోనికి నీటిని చెరనివ్వవు
- చెరువులు, కాలువల్లో ప్రవాహానికి అడ్డుపడి మేట వేస్తాయి
- జలచరాల మరణానికి కారణం అవుతాయి
- అనారోగ్య సమస్యలు కలుగుతాయి

మట్టి వినాయకులతో లాభాలు:

- పర్యావరణానికి మేలు చేస్తాయి
- నీటిలో సులభంగా కరిగిపోతాయి. సహజమైన రంగులు నీటిలో కరిగి ఎలాంటి హానీ చేయవు... ఎరువుగా పని చేస్తాయి.
- భూగర్భ జలాలు కలుషితం కావు. భూమిలోనికి నీరు చేరనిస్తాయి

మట్టి విగ్రహాలనే పూజించాలి

● అనురాధ, గ్రీన్ కోర్ టీచర్



వినాయకచవితి పండుగకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి రసాయన రంగులు అద్దిన పెద్దపెద్ద వినాయకులను మనం కొని తెచ్చి కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం పెరిగి తీవ్ర నష్టం జరుగుతుంది. బంక మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించి నిమజ్జనం చేసి జలకాలుష్యాన్ని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. నేను పది సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నాను.

'కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం'

మందమర్రిరూరల్ : కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వహిస్తోందని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరి బిక్షపతి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కార్మికులకు సత్వరం న్యాయం జరగాలంటే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికులకు లాభాల వాటాలో 30 శాతం చెల్లించాలని, నాణ్యమైన భాటా బూట్లను ఇవ్వాలని యజమాన్యాన్ని కోరారు. గత సంవత్సరం వారసత్వ ఉద్యోగ ప్రకటన చేసిన ఇప్పటి వరకు అమలుకు నోచుకోవడం లేదన్నారు.

బొగ్గు గనిలో ఆగిన ఊపిరి

- ఎస్సార్పీ-3లో టబ్బులు మీదపడి ట్రామర్ మృతి
- ఆర్కె-5బీలో మరో కార్మికునికి తీవ్ర గాయాలు
- పరిస్థితి విషమం.. హైదరాబాద్‌కు తరలింపు

బండ కింద మరో కార్మికుని బతుకు తెల్లారిపోయింది. రెండు గనుల్లో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఒకే విధమైన ప్రమాదాల్లో ఒక కార్మికుడు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.



ఎస్సార్పీ 3,3ఏ గనిలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన రాజయ్య, రోదిస్తున్న కుటుంబ సభ్యులు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని సింగరేణి కాలరీస్ ఎస్సార్పీ-3,3ఏ గనిలో ఆదివారం తెల్లవారు జామున ఐదు గంటల ప్రాంతంలో జరిగిన గని ప్రమాదంలో రత్న రాజయ్య అలియాస్ రాజిరెడ్డి(51)అనే యాక్టింగ్ కార్మికుడు మృతి చెందాడు. తోటి కార్మికుల కథనం ప్రకారం రత్న రాజయ్య గనిలోని 17వ లెవల్ 16వ క్రాస్ కట్ పని స్థలం జంక్షన్‌లో ట్రామర్‌గా నైట్ షిఫ్టులో యాక్టింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. జంక్షన్ నుంచి వచ్చే భర్తీ కోల్ టబ్బులను మిగితా టబ్బులతో లింక్ చేస్తూ ట్రాక్‌లైన్ మార్చేందుకు సంకెల్ వేస్తుండగా హ్యాండ్ లీవర్ చానెల్స్ వద్ద లేకపోవడం, చాంద తీస్తుండగా భర్తీ టబ్బులు వేగంగా వెనక్కి రావడం(అరియా)తో టబ్బులు పైన పడ్డాయి. దీంతో రత్న రాజయ్యకు తీవ్రగాయాలయ్యాయి. తోటి ట్రామర్ కార్మికులు గమనించి మైన్ సూపర్‌వైజర్లు, అధికారులకు సమాచారం అందించారు. వెంటనే రత్న రాజయ్యను టబ్బుల నుంచి తొలగించి ఏరియా ఆసుపత్రి రామకృష్ణాపూర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సీనియర్ ట్రామర్ కార్మికున్ని కేటాయించకుండా నైట్‌షిఫ్టులో కోల్‌ఫిల్లర్‌గా ఉన్న రత్న రాజయ్యను యాక్టింగ్ ట్రామర్‌గా విధులు నిర్వహించడం వల్లనే ప్రమాదం జరిగిందని తోటి కార్మికులు ఆవేదన వ్యక్తపరిచారు. ట్రామర్ల రక్షణ కోసం మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయకుండా, హ్యాండ్ లీవర్స్ పెట్టకపోవడం వల్ల టబ్బులు పైన పడి రత్న రాజయ్య మృతి చెందాడని తోటి కార్మికులు తెలిపారు. మృతుడికి భార్య రాజేశ్వరి, కుమారులు సత్యనారాయణ, సంతు, కూతురు సౌందర్య ఉన్నారు. రత్న రాజయ్య మృతితో కుటుంబీకులు, బంధువుల రోధనలతో ఏరియా ఆసుపత్రి ప్రాంగణం విషాదభరితమైంది. గని మేనేజర్ రమేష్, ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, సంక్షేమాధికారి రాజు, గుర్తింపు సంఘం నాయకులు మృతుడికుటుంబాన్ని ఓదార్చారు.

● ఆర్కె-5బీ గని ప్రమాదంలో..

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కె-5బీ గనిలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంలో దాసరి లచ్చయ్య అనే యాక్టింగ్ ట్రామర్ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గనిలో 4వ సీమ్ నుంచి 3వ సీమ్‌కు వెళ్ళే 10వ లెవల్ వద్ద టన్నల్స్ కొడుతున్నారు. ఈ క్రమంలో బొగ్గు రవాణా కోసం ట్రాక్‌లైన్ నిర్మిస్తున్నారు. రాత్రి విధుల్లో బొగ్గు లోడ్‌తో భర్తీ టబ్బులను హాలర్ తాడు ద్వారా కాకుండా జామ్‌లు వేస్తూ లైన్లు మార్చాలని సీనియర్ అండర్ మేనేజర్ ఎల్లయ్య ఆదేశించడంతో ట్రామర్ కార్మికుడు విధుల్లో నిమగ్నమయ్యాడు. ట్రాక్‌లైన్ మార్చే క్రమంలో ఒక్కసారిగా భర్తీ టబ్బులు వేగంగా డౌన్‌సైడ్‌కు వచ్చి దాసరి లచ్చయ్యను ఢీకొట్టాయి. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. సమాచారం అందగానే గని మేనేజర్ రాజేందర్, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఇతర అధికారులు సందర్శించి గాయపడిన కార్మికుడు లచ్చయ్యను హైదరాబాద్‌కు తరలించారు.

నేడు డిప్యూటీ సీఎల్‌సీతో ఎన్నికలపై చర్చలు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించడానికి సోమవారం సింగరేణి భవన్ వేదికగా హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎల్‌సీ సమక్షంలో యూనియన్లు, అధికారుల సంయుక్త సమావేశం జరగనుంది. ఇదే రోజు షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. మొత్తం 17 కార్మిక సంఘాలు ఈ సమావేశానికి హాజరు కానున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో పాటు యూనియన్‌లకు సంబంధించిన ఎన్నికల గుర్తులు కూడా కేటాయిస్తారు. సింగరేణి డైరెక్టర్ పర్సనల్ జే పవిత్రన్‌కుమార్ సహా డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్ ఇందులో పాల్గొంటారు.

'21శాతం వేతన పెంపుతో కార్మికులకు నష్టం'

శ్రీరాంపూర్: బొగ్గు గని కార్మికులకు 50శాతం వేతనాలను 10వ వేజ్‌బోర్డులో పెంచుతామని హామీ ఇచ్చిన జాతీయ సంఘాలు 21శాతం పెంపుకు అంగీకరించడంతో కార్మికులకు నష్టం వాటిల్లుతుందని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 9వ వేతన ఒప్పందంలో 24శాతం పెరిగితే, 10వ వేతన ఒప్పందంలో 21శాతం వరకే అంగీకరించి కోల్‌ఫీల్డ్ అలవెన్సును రాకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. మూల వేతనంపై పెంపుదల కాకుండా 5వేల కోట్ల ప్యాకేజీ దాటకుండా అంకెల గారడీ చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు మంద మల్లారెడ్డి, బంటు సారయ్య, రాఘవరెడ్డి, బండి రమేష్, పానుగంటి సత్తయ్య, నెల్కి మల్లేష్, చాట్ల అశోక్, లెక్కల విజయ్ పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ తప్పుడు విధానాలతో నష్టం

యైటింక్లయిన్‌కాలనీ: టీబీజీకేఎస్ తప్పుడు విధానాలతో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లిందని హెచ్‌ఎంఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు దశరథం పేర్కొన్నారు. ఆదివారం ఓసీపీ-3 సీహెచ్‌పీ, బేస్‌వర్క్‌షాప్‌లలో జరిగిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. సకలజనుల సమ్మె వేతనాలు కొందరికే వచ్చాయని, టీబీజీకేఎస్ నాయకుల అవినీతి కారణంగా మెడికల్ బోర్డు మూతపడిందని తెలిపారు. ఏదో సాధిస్తారని గెలిపిస్తే గ్రూప్ తగాదాలతో అంతర్గత ఎన్నికలకు వెళ్ళిన చరిత్ర టీబీజీకేఎస్‌దని దశరథం పేర్కొన్నారు. కార్మికుల పక్షాన పోరాడుతున్న హెచ్‌ఎంఎస్ యాజమాన్య బెదిరింపులకు తలొగ్గబోదని తెలిపారు. గేట్‌మీటింగ్‌లో గోపాల్‌రెడ్డి, ఆరిఫ్, బర్ల రవీందర్, రాకం లక్ష్మయ్య, ఆశాలు, అశోక్ పాల్గొన్నారు.

'ఈఎస్ఐ 100పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర మంత్రి అంగీకారం'



దత్తాత్రేయకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్: సింగరేణి తాత్కాలిక కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందించేందుకు 100పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అంగీకరించినట్లు బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాంపూర్ విలేకరులతో మాట్లాడారు. తాము సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివా రం ఉదయం దత్తాత్రేయను కలిసి పలు సమస్యలు విన్నవించామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు కొండపర్తి శంకర్, సత్యనారాయణ, మధు, పెద్దపల్లి గట్టయ్య, బీజేపీ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి కీర్తిరెడ్డి పాల్గొన్నారు.

కార్మికుడి మృతితో ఎల్లక్కపేటలో విషాదం

చెన్నూర్: ఆదివారం వేకువజామున శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌ఆర్‌పి- 3 గనిలో ప్రమాదశవాత్తు రత్న రాజిరెడ్డి(57)అనే సింగరేణి కార్మికుడు మృతి చెందడంతో చెన్నూర్ మండలం ఎల్లక్కపేటలో విషాదచాయలు అలుముకున్నాయి. రాజిరెడ్డి స్వగ్రామం దుగ్నెపల్లి గ్రామం కాగా వృత్తి రీత్యా ఎల్లక్కపేట గ్రామములో స్థిర నివాసం ఏర్పరుచుకున్నాడు. కాలనీలో ఎంతో అన్యోన్యంగా ఉండే రాజిరెడ్డి మృతి చెందాడన్న విషయాన్ని కాలని వాసులు జీర్ణించుకోలేక పోతున్నారు. పోస్టుమార్టం అనంతరం రాజిరెడ్డి మృతదేహాన్ని ఎల్లక్కపేట కు తీసుకు రావడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

'కోల్‌ఫీల్డ్ అలవెన్స్ ఇవ్వకపోతే దేశవ్యాప్త సమ్మె'

శ్రీరాంపూర్: బొగ్గు గని కార్మికుల 10వ వేతన ఒప్పందంలో వేతన పెంపుదల ప్యాకేజీలతో ముడిపెడుతూ కోల్‌ఫీల్డ్ అలవెన్సు నిరాకరించినందు వల్లే జాతీయ సంఘాలు దేశ వ్యాప్త సమ్మెకు సిద్దమవుతున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్‌బోర్డు సభ్యుడు సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము గత వేతన ఒప్పందం కంటే మెరుగుదల ఉంటేనే అంగీకరిస్తామని , అవసరమైతే సమ్మెకు దిగుతామని హెచ్చరించామని, దీంతో 4760కోట్ల ప్యాకేజీ కోసం అంగీకరించారని తెలిపారు. 4శాతం స్పెషల్ అలవెన్సు ఇవ్వడానికి నిరాకరించడంతో వేతన ఒప్పందం బహిష్కరించామన్నారు. తిరిగి ఈ నెల 24న ఢిల్లీలో కేంద్ర మంత్రుల సమక్షంలో వేతన చర్చలు జరుగుతాయన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎం.సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్, కొట్టె కిషన్‌రావు, బాజీసైదా, వేణు మాధవ్, రాంచందర్, అశోక్‌రెడ్డి, బియ్యాని శ్రీనివాస్, సమ్మిరెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

● గోదావరిఖనిలో..

గోదావరిఖని: ఢిల్లీలో ఈనెల 24న జరుగనున్న 10వ వేజ్‌బోర్డు సమావేశంలో బొగుగ్గని కార్మికులకు వేతన ఒప్పంద సమరణ జరుగాలని లేని పక్షంలో దేశ వ్యాప్త సమ్మెకు వెనుకాడబోమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైసెస్(డీపీఈ) నిబంధనల ప్రకారం 15శాతం కంటే ఎక్కువ పెంచకూడదనే నెపంతో యాజమాన్యం అంగీకరించలేదని పేర్కొన్నారు. డీపీఈ నిబంధనలను బొగ్గుగని కార్మికులకువర్తింప చేయకూడదని గతంలో ప్రభుత్వమే అంగీకరించిందన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణి యాజమాన్యం రూ.395కోట్లు లాభాలు ప్రకటించడం సరి కాదన్నారు. గత ఏడాది 60.3మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే రూ.1066.13కోట్ల లాభాలు వచ్చాయని, కానీ ఈ ఏడాది 61.34మిలియన్ టన్నులు సాధిస్తే కేవలం రూ.395కోట్లు వచ్చాయని ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు వై గట్టయ్య, నాయకులు మిర్యాల రంగయ్య, డీ శేషయ్య, వేల్పుల నారాయణ, మడ్డి ఎల్లయ్య, శ్రీనివాస్, కనుకయ్య, చేరాలు, రామస్వామి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

- పలు యూనియన్ నాయకుల డిమాండ్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3, ఆర్కె-5బీ గనుల్లో ఇద్దరు ట్రామర్ కార్మికులు ప్రమాదానికి సంబంధించి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యూనియన్ల నాయకులు డిమాండ్ చే శారు. గని ప్రమాద సంఘటన తెలువగానే ఆదివారం టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కేంద్ర కమిటి నా యకులు బంటు సారయ్య, మల్లారెడ్డి, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శులు భానుదాస్, సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్, హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, కరీముల్లా తదితర నాయకులు ఏరియా ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. గనుల చట్టాన్ని అతిక్రమిస్తూ ఉత్పత్తి వేగం పెంచడానికి వీటీసీ శిక్షణ ఇవ్వకుండా ఇతర క్యాటగిరిల కార్మికులను ట్రామర్లుగా విధులు కేటాయించడం వల్లనే ఈ ప్రమాదాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వేణుమాధవ్, హన్మంతు, చంద్రయ్య, టీబీజీకేఎస్ నాయకులు నెల్కి మల్లేష్, నీలం సదయ్య, లెక్కల విజయ్, హెచ్‌ఎంఎస్ నాయకులు అశోక్‌కుమార్, మల్లయ్య, నర్సింగరావు, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

బీఎంఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడి ఎన్నిక

భూపాలపల్లిటౌన్: బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడిగా బుర్ర సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపాక సాంబయ్య గౌడ్ తెలిపారు. ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. బ్రాంచి కార్యదర్శిగా నల్లం రాజశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సిలువేరు కుమార్‌లతో మరికొంత మందిని బ్రాంచి నాయకులుగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భట్టు రవి, గీస సంపత్, దొంగల రాజేందర్, కంబాల రాజయ్య, బొందెల భగవాన్, మాచనవేని రవీందర్, పులి సంపత్, బీఎంఎస్ నాయకులు కిష్టయ్య, బిరుదు వెంకన్న, ఇందుపల్లి అరుణ్‌కుమార్, లింగాల రవికుమార్, బండి శ్రీనివాస్, అల్లం సంపత్, భగత్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సంబరాలు

శ్రీరాంపూర్: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంపై టీఆర్ఎస్ అనుబంధ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద ఉన్న కార్మికుడి విగ్రహానికి అధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఐత శేఖర్, కార్యదర్శి కిరణ్, ఎంపీటీసీ బండారి సుధాకర్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటి వేతనాలు కూడా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, శ్రావణ్, సురేష్, కొమురయ్య, లింగయ్య, రాజయ్య, రవీందర్, రాజేష్, కిరణ్, శేఖర్, మియాజోద్దీన్, రమణ, బండి తిరుపతి పాల్గొన్నారు.

పోతారం చెరువును ఎల్లంపల్లి నీటితో నింపాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభం


కొడిమ్యాల: ఎల్లంపెల్లి నీటితో మండలంలోని పోతారం చెరువును నింపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, చొప్పదండి నియోజక వర్గ ఇన్‌చార్జ్ మేడిపెల్లి సత్యం అన్నారు. ఆదివారం కొడిమ్యాల మండలంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని చెరువులను ఎల్లంపెల్లి నీటితో నింపాలని కోరారు. ఏడాది కాలంగా తాము ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.



పాదయాత్ర చేస్తున్న అఖిల పక్షం నాయకులు రైతులు

కొడిమ్యాల మల్యాల మండలాల ప్రజల తాగు,సాగునీటి ఇబ్బందులను తీర్చకుంటే వచ్చే వర్షాకాల సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అంతక ముందు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో ముందుగా కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువును నింపాలని ఉన్నా అధికారులు, నాయకులు పట్టించుకోవటం లేదన్నారు. పోతారం చెరువును నింపి సూరంపేట చెరువులోకి నీటిని తరలించాలన్నారు. చొప్పదండి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ లింగంపెల్లి శంకర్ మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో చొప్పదండి నియోజక వర్గంలోని 46 చెరువులు నింపటమే లక్ష్యం కాగా ఈ నీటిని సిద్దిపేటకు తీసుక పోవటమెందుకు అని ప్రశ్నిం చారు. నియోజకవర్గానికి లక్ష ఎకరాల భూమికి సాగు నీటిని అందిస్తామని ఇచ్చి న హామీని నెరవేర్చలేదన్నారు. పోతారం చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపటానికి కోనాపూర్ గ్రామస్తులు కోర్టుకు వెళ్లారని కుంటి సాకులు చెప్పుతున్నారని కొడిమ్యాల గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోనాపూర్ గ్రామస్తులు చెరువులో నీటిని నింపటానికి వ్యతిరేకం కాదన్నారు. అంతక ముందు అఖిల పక్షం నాయకులు వివిధ గ్రామాల రైతులు పోతారం చెరువును పరిశీలించారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న మహా పాదయాత్రకు కొడిమ్యాల మల్యాల మండలాల రైతులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ మహాపాదయాత్రలో అఖిల పక్షం నాయకులు మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, అనుమండ్ల రఘు, మల్లిఖార్జున్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కొత్తూరి స్వామి, గుర్రం నర్సాగౌడ్, గజ్జెల కర్ణాచారి, బూస గంగాధర్, సామల లక్ష్మన్, రాజేశం, రేకులపెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దెవెందర్, గడ్డం జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మ్యాకల మల్లేశం, మల్లారెడ్డి, పోలు శ్రీనివాస్, మహేష్, చంద్రశేఖర్, నారాయణ, దిలీప్, పాలకుర్తి శ్రీనివా స్, గంగాధర్, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
పెద్దపల్లి
సోమవారం 21 - 8 -2017



వైభవంగా అన్నపూజ

మంథని: శ్రావణ మాసంలో వచ్చిన మాస శివరాత్రిని పురస్కరించుకొని శ్రీవాసవి కన్యాక పరమేశ్వరి ఆలయంలోని పరమ శివుడికి భక్తులు మహా అన్నపూజ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భక్తులు శివ లింగానికి అన్నంతో అభిషేకం చేసి నివేదించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, సంఘం నాయకులు ఇల్లెందుల కిషోర్, కొమురవెల్లి తిరుపతయ్య, రమేష్, భాస్కర్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వొల్లాల సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్, అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.


అన్నంతో అభిషేకించిన శివలింగం

ఆదివరహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ



కమాన్‌పూర్ : మండల కేంద్రంలోని ఆదివరహస్వామి ఆల యంలో ఆదివారం శ్రావణమాసం చివరి వారం సందర్భంగా భక్తు లతో కిటకిటలాడింది. ఉదయం 7 గంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారని ఈవో మారుతి, పురోహితుడు జగన్నాథాచార్యులు తెలిపారు.

కాడెద్దుల పండుగ..

● అన్నదాతతో పెనవేసుకున్న బంధం ● నేడు పొలాల అమావాస్య

పెద్దపల్లి కల్చరల్: శ్రావణమాసం చివర భాద్రపదమాసం తొలి రోజున వచ్చే అమావాస్యను పొలాల అమావాస్యగా జరుపుకుంటారు. సోమవారం పొలాల పండుగ జరుపుకునేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. అందుకే నేల తల్లిని భూమాతగా, వర్షాన్ని వరుణదేవుడిగా కొలుస్తాడు. పంచభూతాలతోపాటు పంటల సాగులో నిరంతరం తోడుగా నిలిచిన కాడెద్దులను నందీశ్వరులుగా భావించి పూజలు చేయడం రైతన్నల ప్రత్యేకత. ఆరుగాలం శ్రమించే రైతన్నకు బాసటగా నిలిచే ఎద్దుల జతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. పూజలో పుల్లగంద(కం ద)ను వినియోగిస్తారు. పు ల్లగంద మాదిరిగా తమ వ్యవసాయం, సంతతి వృద్ధి చెందాలని ప్రత్యేక పూజల్లో వేడుకుంటారు. అమావాస్యకు ముందురోజున ఎడ్ల జతలను పసుపు, కుంకుమలతో అలంకరించి మంగళహారతులతో పూజలు చేయడం, మరుసటి రోజున మట్టితో ఎద్దులను తయారుచేసి పూజలు చేస్తారు. అలంకరించిన ఎద్దులను గ్రామాల్లోని హనుమాన్ దేవాలయం వద్ద తీసుకెళ్ళి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చే యించడం, వెంట తెచ్చిన పిండివంటలు, నైవేద్యాన్ని ఎద్దులకు పెడుతారు. ఎద్దులను అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. పండుగ రోజున ఎద్దు లకు పూజలు చేస్తే పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయని రైతుల నమ్మకం.


పూజకు ఉపయోగించే (పుల్లగండ) కంద మొక్క



వ్రత విధానం

పొలాల అమావాస్య వ్రతం ప్రత్యేకంగా సంతాన సంరక్షణ కోసం చేస్తారు. పూజ చేసే చోట గోమయంతో అలికి వరి పిండితో ముగ్గువేసి కంద మొక్కను, పసుపు కొమ్ము కట్టిన నాలుగు తోరణాలను తయారు చేస్తారు. ముందుగా వినాయకుని పూజించి ఆ తర్వాత ఆ కంద మొక్కలోకి మంగళ గౌరీదేవిని గాని, సంతాన లక్ష్మిని గాని ఆవాహనం చేస్తారు. తొమ్మిది బూరెలు, గారెలు తొమ్మిది రకాల కూరగాయలతో చేసిన పులుసు నైవైద్యంగా సమర్పిస్తారు. ముత్తయిదువును పూజించి, కొత్త చీర పెట్టి దీవెనలు అందుకొంటారు. తోరణాన్ని కంద మొక్కకు కట్టి మరొకటి తన మెడలో కట్టుకొని మిగిలిన తోరణాన్ని ఆఖరి సంతానం మొలలో కడుతారు. వ్యవసాయదారులు ఎద్దులకు పూజలు చేస్తే, వ్యవసాయం లేని వారు ఎద్దుల బొమ్మలకు పూజ చేస్తారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

● గర్రెపల్లిలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి




గర్రెపల్లిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దాసరి, రామగుండంలో బోనాలతో వస్తున్న మహిళలు

సుల్తానాబాద్: వరుణదేవుడు కరుణించి వర్షాలు కురవాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు. గర్రెపల్లి పోచమ్మ దేవాలయంలో ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పంటలు బాగా పండి గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలని పోచమ్మ తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు కూడా పూజలు చేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని తదితరులను ఉత్సవాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడాల అజయ్, మాజీ ఎంపీపీ సమిండ్ల శ్రీనివాస్‌రావు, ఉపసర్పంచ్ తిరుపతి, సింగిల్‌విండో చైర్మన్ జానీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ వేడుకలు

అంతర్గాం: రామగుండం రైల్వేస్టేషన్ కొండ వద్ద బంగారు పోచమ్మ వేడుకలు ఆదివారం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది. పలు కాలనీల నుంచి డప్పు చప్పుళ్ల మధ్య పూనకం వచ్చిన మహిళలు బోనాలతో తరలివచ్చారు. పోచమ్మతల్లికి గొర్రెలు, కోళ్లతో మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కన్నూరి సతీష్‌కుమార్, కలవేని మల్లేశం, సాంబయ్య, లింగమూర్తి, తంబాడి శంకర్, మోహన్ పాల్గొన్నారు.

వన భోజనాల సందడి...



ఓదెల: మండలంలోని మడక శివారులో ఉన్న గుట్ట, కనగర్తి శివారులో ఉన్న మానేరు వాగు ఎల్లమ్మ గుడి సమీపంలో రెండు గ్రామాల ప్రజలు ఆదివారం వన భోజనాలకు తరలివెళ్లారు. శ్రావణమాసంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రకృతిని ఆరాధించడం, వనభోజనాలను వెళ్లడం సంప్రదాయం. ఇందులో భాగంగా మడక, కనగర్తి గ్రామాల ప్రజలు దాదాపు 60 కుటుంబాలు వనభోజనాలకు తరలి వెళ్లారు. కుటుంబాలతో వనానికి తరలివచ్చి ముందుగా ప్రకృతిని ఆరాధించి కొబ్బరికాయలు కొట్టి, విందులు ఏర్పాటు చేశారు. ఆదివారం వర్షం కురవకపోవడంతో గ్రామస్తులకు కొంత వెసులుబాటు లభించింది.